## తురగా సూర్యారావుకు విశిష్ట ప్రతిభా రత్న పురస్కారం



**కాకినాడ,జూన్ 26 (వార్తాప్రభ) :** ఆల్ ది బెస్టు ఆర్ట్స్ అకాడమీ హైదరాబాద్ స్థాపక అధ్యక్షులు లయన్ డాక్టర్ ఈఎస్ నారాయణ మాస్టారు ప్రధాన కార్యదర్శి ఈ సూర్య తేజ శుభ్రం మాస్టరు వారి ఆధ్వర్యంలో తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టు బషీర్బాగ్ ప్రెస్ క్లబ్, స్వరోవరం ప్రతాప్ రెడ్డి ఆడిటోరియంలో సేవా స్వర్ణం నుండి డాక్టర్ ఎన్టీఆర్ కళా రత్నం డాక్టర్ ఎన్టీఆర్ విద్యా భూషణ్ విశిష్ట ప్రతిభా రత్న పురస్కారాల మహోత్సవం జరిగినది. సభాధ్యక్షులుగా మండడి కృష్ణారెడ్డి ముఖ్య అతిథిగా దైవజశర్మ పాల్గొన్న సభలో కాకినాడకు చెందిన విశ్రాంత పోస్టు మాస్టరు, నటుడు, సామాజిక వేత్త తురగా సూర్యారావు టర్బన్ పెట్టి దుశ్శాలువాలతో ఘనంగా సత్కారం చేసి జ్ఞాపికలు అందచేసి విశిష్ట ప్రతిభా రత్న అవార్డు 2025 అందజేసారు. కృతజ్ఞతాపరంగా ఆల్ ది బెస్ట్ ఆర్ట్స్ అకాడమీ స్థాపిక అధ్యక్షులు ఆయన మాస్టరుకి కృతజ్ఞతలు చెబుతూ అనేక మంది కళాకారులు వారిలో ఉన్న ప్రతిభను గుర్తించి వారికి అవార్డులు ఇవ్వడం సాహసోపేతమైన నిర్ణయం వారికి అభినందనలు ఇలాంటి అవార్డు పొందిన సూర్యారావును పోస్టల్ పెన్షనర్స్ పోస్టల్ ఎంప్లాయిస్ కళాకారులు అభినందిస్తూ మరింత ప్రజలకు సేవ చేయాలని మనసా వాచా కోరుకుంటున్నాం అన్నారు.

## ఇంటర్నేషనల్ స్థాయిలో రోబోటిక్స్ లో సత్తా చాటిన లక్ష్య విద్యార్థులు




**కాకినాడ,జూన్ 26 (వార్తాప్రభ) :** రోబోరోర్ మలేషియా 2025 వెఫా రోబోటిక్ నిర్వహించిన పోటీలో భారతదేశం నుండి ముఖ్యంగా కాకినాడ జిల్లాకు చెందిన లక్ష్య ఇంటర్నేషనల్ స్కూల్ 8వ 9వ, 10వ తరగతి విద్యార్థులు అంతర్జాతీయ విజేతలుగా నిలిచారు. ఈ సంవత్సరం ఈ పోటీలను (ఆసియా పసిఫిక్ విశ్వవిద్యాలయం)లో నిర్వహించారు. ఈ పోటీలు ప్రాథమిక మాధ్యమిక, సీనియర్ వంటి 3 విభాగాలలో నిర్వహించబడింది. సెకండరీలో భారతదేశానికి ప్రాతినిధ్యం వహించిన ఏకైక జట్టు లక్ష్య ఇంటర్నేషనల్ స్కూల్, సెకండరీలో 15 జట్లలో మొత్తం 8 జట్లు పోటీకి ఎంపిక చేయబడ్డాయి, దీనిలో లక్ష్య ఇంటర్నేషనల్ స్కూల్ నుండి రెండు జట్లు ప్రాతినిధ్యం వహించాయి. ఈ పోటీ మూడు విభిన్న సవాళ్లలో నిర్వహించబడ్డాయి స్మోర్ఫ్ ఇమాజినరీ ,స్మోర్ఫ్ పైలట్ ,స్మోర్ఫ్ స్వేర్ అటానమస్ ఈ మూడు సవాళ్లలో జట్లు అత్యుత్తమ ప్రదర్శనను కనబరిచాయి మరియు మూడు సవాళ్లలోనూ 2 స్థానాలను సాధించాయి. స్మోర్ఫ్ ఇమాజినరీ: టీమ్ లక్ష్య 1 ప్రథమ స్థానాన్ని, టీమ్ లక్ష్య 2 తృతీయ స్థానాన్ని సాధించారు. స్మోర్ఫ్ పైలట్: టీమ్ లక్ష్య 2 రజతం మరియు టీమ్ లక్ష్య 1 కాంస్యం సాధించారు. స్మోర్ఫ్ స్వేర్ అటానమస్: టీమ్ లక్ష్య 2 స్వర్ణం మరియు టీమ్ లక్ష్య 1 రజతం సాధించారు. మొత్తం ఈవెంట్లో ఓవరాల్ ఛాంపియన్ షిప్పు అందుకున్నారు. లక్ష్య జట్టు 1లో పాల్గొన్న విద్యార్థులు రిహాన్ సనా,లలిత్ కుమార్ వర్మ. జి సాజిత్, ఆదిద్య ఆనంద్,ఎ వినీత్. లక్ష్య జట్టు 2 లో పాల్గొన్న విద్యార్థులు డి మనోహర్ రెడ్డి,దుర్గా ఆదిత్య శశాంక్, ముకుంద,నాగ సాయి అభినవ్, ఎన్ అర్జున్. ఈ సందర్భంగా లక్ష్య ఇంటర్నేషనల్ స్కూల్ డైరెక్టర్ డాక్టర్ సుగుణా రెడ్డి మాట్లాడుతూ లక్ష్య విద్యార్థులు ఇంటర్నేషనల్ స్థాయిలో విజేతలుగా నిలిచారని రోబోటిక్స్ ని ఒక ప్రత్యేక సబ్జెక్టుగా సెకండరీ విద్యార్థులకు లక్ష్య ఇంటర్నేషనల్ పాఠశాలలో (ఉండూరు) నేర్పిస్తున్నా మని తెలియజేశారు. కోడింగ్ నేర్చుకోవడం వల్ల విద్యార్థులలో సృజనాత్మకత, సమస్య పరిష్కార నైపుణ్యాలు అభివృద్ధి చెందుతాయని తెలియజేశారు. నేటికాలంలో రోబోల వినియోగం ప్రాచుర్యంలోకి వస్తున్నదని అందరికీ తెలిసిన విషయమే. రోబోటిక్స్ ద్వారా మానవ జీవితానికి అనేక ఉపయోగాలు ఉన్నాయి.విద్య,వైద్య, ఆరోగ్య, వాణిజ్య వంటి రంగాలలో రోబోట్ ల వినియోగం అధికంగా ఉన్నది. ఈపోటీల వల్ల నూతన ఆవిష్కరణలు జరుగుతాయని, ప్రతిభావంతులైన విద్యార్థులకు మంచి గుర్తింపు లభిస్తున్నదని తెలియజేశారు. ఆదిత్య విద్యాసంస్థల అధినేత డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి మాట్లాడుతూ మలేషియాలో నిర్వహించబడిన రోబోరోర్ 2025 జూన్ లో (చైనా, మలేషియా, భారతదేశం,బంగ్లాదేశ్, (శ్రీలంక,ఇండోనేషియా, సింగపూర్, దుబాయ్) దేశాల విద్యార్థులతో తలపడి,లక్ష్య ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థులు భారత దేశ కీర్తిని పెంచుతూ ప్రథమ, ద్వితీయ,తృతీయ స్థానాలలో నిలిచినందుకు హర్షం వ్యక్తం చేశారు. పాఠశాల ప్రిన్సిపల్ వందనా బోప్రా మాట్లాడుతూ రోబోట్ల తయారీ విభాగంలో పాల్గొని లక్ష్య పాఠశాల విద్యార్థులు ఈ కాంపిటీషన్లో బహుమతిని గెలుచుకున్నారని, మా లక్ష్య విద్యార్థులకు కోడింగ్,రోబోటిక్స్ నేర్చుకోవడం వల్ల అంతర్జాతీయ స్థాయిలో మంచి గుర్తింపు లభించిందని తెలియజేసి విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు.

## కృష్ణా జిల్లా ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ ఇంచార్జ్ అధికారిగా సరళ కుమారి



**మైలవరం,జూన్ 26 (వార్తాప్రభ) :** కృష్ణా డిస్ట్రిక్ట్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ (FAC)గా మైలవరం పట్టణం లోని వేములూరు వెంకటరత్నం ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సొంగా సరళ కుమారి నియమితులయ్యారు. ఈ మేరకు ఇంటర్మీడియట్ డైరెక్టర్ క్రితికా శుక్లా గురువారం ఉత్తర్వులు జారీ చేశారు.కృష్ణాజిల్లా ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ ఇంచార్జ్ అధికారిగా గురువారం బాధ్యతలు స్వీకరించినట్లు సరళ కుమారి తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల సిబ్బంది, విద్యార్థులు ప్రిన్సిపాల్ సరళ కుమారి కి అభినందనలు తెలియజేసి ఘనంగా సత్కరించారు.

## యువత మెరుగైన భవిష్యత్తును నిర్మించుకునేందుకు మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి - తిరువూరు ఆర్డీవో మాధురి



**విస్సన్నపేట,జూన్ 26 (వార్తాప్రభ) :** డ్రగ్ వ్యతిరేక దినోత్సవం సందర్భంగా విసన్నపేట మండల కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో ఆర్డీవో మాధురి పాల్గొన్నారు. యువత మెరుగైన భవిష్యత్తును నిర్మించుకునేందుకు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండి శ్రమించి ఆర్థిక ఉన్నతి సాధించే లక్ష్యంగా అడుగులు వేయాలన్నారు. కూటమి సభ్యులు పాల్గొన్నారు. వృద్ధులకు నిత్యవసర వస్తువులు ఇళ్ల వద్ద పంపిణీ చేశారు. పెట్రోల్ బంకులను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల తాసిల్దార్ కే లక్ష్మీ కళ్యాణి రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## కృత్తివెన్ను మండలం గ్రామ టిడిపి అధ్యక్ష కార్యదర్శుల ఎన్నిక



**కృత్తివెన్ను,జూన్ 26 (వార్తాప్రభ) :** రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆదేశాలతో జిల్లా పార్టీ అధ్యక్షులు కొనకళ్ళ నారాయణ రావు పెడన శాసన సభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ సారథ్యంలో జరుగుతున్న పార్టీ సంస్థాగత ఎన్నికల నిర్వహణ కమిటీ పెడన నియోజకవర్గ పరిశీలకులు జిల్లా రైతు అధ్యక్షులు మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ గోపు.సత్యనారాయణ కృత్తివెన్ను మండల పరిశీలకులు రాష్ట్ర గౌడ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ శ్రీశొంఠి శివరామ ప్రసాద్ పెడన పరిశీలకులు మాచవరపు ఆదినారాయణ మండల పార్టీ అధ్యక్షులుమార్కెట్ యార్డ్ చైర్మన్ ఒడుగు తులసి రావు డీ సి చైర్మన్ నెక్కంటి భాస్కర రావు ఆధ్వర్యంలో ఈ రోజు మండలంలోని ఓర్లగొందితిప్ప గరి సీపూడి మునిపెడ కోమాళ్ళపూడి గ్రామ పార్టీ అధ్యక్ష కార్యదర్శుల ఎన్నిక కార్యక్రమం నిర్వహించి పార్టీ నియమావళి ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచిస్తూ పార్టీ ప్రతిష్ఠ పెంచేందుకు చేయాల్సిన విధివిధానాలను వివరించారు. ఓర్లగొంది తిప్ప అధ్యక్ష,కార్యదర్శులుగా వేముల.హరిబాబు ఏ న్ రమేష్ మునిపెడ కాకర.ఇస్రాయేలు, దాసరి శ్రీనివాసరావు గరిసిపూడి బసవాని.మారాజు బసవాని.శ్రీనివాసరావు కోమాళ్ళపూడి చేబ్రోలు న్యూటన్ రాజు గుత్తి ఎసుబాబు . లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో కూనసాని చిన్న క్లస్టర్ ఇంచార్జ్ నడకుదుటి ఆంజనేయులు క్లస్టర్ ఇంచార్జ్ నాగిడి చెన్నకేశవరావు మాటూరి పెదబాబు బస్వని బంగారు రాజు బొర్రా ఏడుకొండలు దానయ్య వెంకటరెడ్డి అశోక్ బొమ్మిడి బాలకృష్ణ వాటాల నాగార్జున వెంకటనారాయణ బాలసోరి తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొని తెలుగుదేశం పార్టీ చేస్తున్న అభివృద్ధి సంక్షేమ గురించి ప్రతి ఇంటికి వెళ్లి తెలియజేసి రానున్న స్థానిక సంస్థ ఎన్నికల్లో భారీ విజయం కైవసం చేసుకునే విధంగా పనిచేయాలని కోరారు

## పోలవరం హై స్కూల్ కు ఫర్నిచర్ వితరణ



**పెడన,జూన్ 26 (వార్తాప్రభ) :** పెడన నియోజకవర్గం గూడూరు మండలంలోని పోలవరం గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు ఫర్నిచర్ వితరణ చేశారు.విద్యార్థినీ విద్యార్థులకు తరగతి గదులు లేకపోవడంతో ఉన్న తరగతి గదులు మధ్య లో విభజన చేయండి అని ప్రధానోపాధ్యాయులు కోరారు. వెంటనే హై స్కూల్ కి ఒకసారి గా తొమ్మిది మంది ఉపాధ్యాయులు పెరిగిన పిదప వారు కూర్చుంటానికి కుర్చీలు లేవు అని తెలుసుకుని దానికి సంబంధించిన ఖర్చులు నేను పెట్టుకుంటాను అని ముందుకు వచ్చిన కారుపర్తి బుల్లయ్య కుమారుడు కోటేశ్వర లింగం నకు ఉపాధ్యాయులు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శ్రీనివాస్ సర్పంచ్ నాగరాజు మాజీ ఎంపీపీ శ్రీనివాసరావు హరి రామ కృష్ణ మహేష్ పాల్గొన్నారు

## ఏఎంసీ వైస్ చైర్మన్ ను పరామర్శించిన కూటమి పెద్దలు



**విస్సన్నపేట,జూన్ 26 (వార్తాప్రభ) :** స్థానిక మండల కేంద్రంలో వైభవ్ జ్యుయలరీ అధినేత తిరువూరు ఏఎంసి వైస్ చైర్మన్ కుక్కడపు వెంకట నాగేశ్వరావు కు మాతృవియోగం కావడంతో కూటమి పెద్దలు ఆయనను పరామర్శించారు.

## ఆశాజ్యోతి ప్రాంగణంలో వైభవంగా షిర్డీ సాయి విగ్రహ ప్రతిష్ఠ



**హనుమాన్ జంక్షన్,జూన్ 26 (వార్తాప్రభ) :** హనుమాన్ జంక్షన్ ఏలూరు రోడ్డులోని ఆశాజ్యోతి హ్యాండిక్యాప్డ్ వెల్ఫేర్ సొసైటీ ప్రాంగణం లో షిర్డీ సాయిబాబా విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం గురువారం ఎంతో భక్తిశ్రద్ధలతో అత్యంత వైభవంగా జరిగింది. శోభాయమానంగా తీర్చిదిద్దిన ఆలయంలో ప్రత్యేక పూజలు, హారతులు,అభిషేకాలు నిర్వహించారు.. ఈ ఆలయ నిర్మాణానికి, ప్రతిష్ఠ కార్యక్రమానికి హ్యాపీ హోమ్స్ రిసార్ట్ అధినేత అంబటి మధుమోహన కృష్ణ పూర్తిసహకారం అందించారు. ఆయన కుమార్తె, అల్లుడు మండాది రవికుమార్, క్రాంతి దంపతులు పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ పూజాకార్యక్రమాలను పురోహితుడు గాంధీ నిర్వహించారు. ఆశాజ్యోతి నిర్వాహకులు మరీదు మాధవీలత ,మరీదు వెంకటస్వామి సమన్వయంతో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆశాజ్యోతి కార్యదర్శి మాధవీలత మాట్లాడుతూ మాప్రాంగణంలో షిర్డిసాయి ఆలయం ఏర్పాటు చేసినందుకు ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఈ గుడి వల్ల మా పిల్లలందరికీ ఆధ్యాత్మిక శాంతి, ఆత్మబలాన్ని కలుగజేస్తుందని ఆశిస్తున్నామని మతసామరస్యానికి, ఆధ్యాత్మిక వైబ్రేషన్స్‌కు ఇది చిహ్నంగా నిలుస్తుంది. సాయినాధుని ఆశీస్సులతో మానసిక మరియు శారీరకంగా వికలాంగులైన మా చిన్నారులు పొందుతారని పేర్కొన్నారు. ఈ పుణ్యకార్యానికి విశేష సహకారం అందించిన మధుమోహన కృష్ణ మరియు వారి కుటుంబానికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ జంక్షన్ మాజీ సర్పంచ్ కాకాని అరుణ, లయన్ వెనిగళ్ళ బబిత, రుత్తుల లలిత కుమారి, లయన్ తాడి రంగారావు, వేమూరి శ్రీనివాసరావు, మహమ్మద్ ఇక్బాల్, బి.వి. ఎస్. కుమార్, డి. రామారావు తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం



**కృత్తివెన్ను,జూన్ 26 (వార్తాప్రభ) :** అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పల్లెపాలెం నందు విద్యార్థులకు అవగాహన కల్పించారు. ప్రధాన ఉపాధ్యాయుడు టి వి ప్రసాదు మాట్లాడుతూ విద్యార్థులు సమాజంలో మత్తు పదార్థాలపై ప్రతి ఒక్కరికీ అవగాహన కల్పించాలని కోరారు.రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కొప్పినీడి సూర్య ప్రకాష్ మాట్లాడుతూ మత్తు పదార్థాలకు బానిసలై ఎంతో మంది తమ ఉజ్వల భవిష్యత్తు నాశనం చేసుకుంటున్నారని,ప్రతి విద్యార్థి మంచి అలవాట్లను కలిగి గుట్కా సిగరెట్ జర్దా గంజాయి డ్రగ్స్ కొకైన్ వంటి మాదక ద్రవ్యాల జోలికి పోకుండా సమాజంలో కూడా జాగృతి తీసుకురావాలని కోరారు. ఆపై మాదక ద్రవ్యాల వ్యతిరేక నినాదాలు చేశారు. ఈ కార్య క్రమంలో ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి



**కాకినాడ,జూన్ 26 (వార్తాప్రభ) :** యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని మహిళా పోలీసు స్టేషన్ ఎస్సై కె.సత్యనారాయణ పేర్కొన్నారు.గురువారం కాకినాడ శాంతి నగర్ లో గల రామకృష్ణా పబ్లిక్ స్కూల్ లో అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ నేడు యువత మత్తుకు అలవాటుపడి తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారన్నారు. యువత విద్యార్థి దశ నుంచి క్రమశిక్షణ విద్యనభ్యసించాలని సూచించారు. మరో గౌరవ అతిథి మానికి రెడ్డి హెల్త్ కేర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ మానికి రెడ్డి సత్యనారాయణ మాట్లాడుతూ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ చిన్ని వయస్సులో సరదా సరదా గా సిగరెట్లు కాల్చడం, అనంతరం చెడు స్నేహితులతో కలిసి మత్తుకు అలవాటుపడి నేరాలు చేయడం జరుగుతుంది కాబట్టి చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలనే అంశాలపై అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులతో మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు ఉమా మహేశ్వర రావు, ఉపాధ్యాయులు,పోలీసు సిబ్బంది గునిపే విజయ లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు 16000 విలువ చేసే నోట్ బుక్స్ అందజేత



**కోడూరు,జూన్ 26 (వార్తాప్రభ) :** కోడూరు మండల పరిధిలోని సాలెం పాలెం గ్రామపంచాయతీ శివారు వేణుగోపాలపురం ప్రాథమికోన్నత పాఠశాలకు సాలెం పాలెం గ్రామానికి చెందిన నల్లగుళ్ల దుర్గాప్రసాద్ 16 వేల రూపాయలు విలువ చేసే నోట్ బుక్స్, పలకలు, పెన్సిల్స్, జామెంట్రీ బాక్సులు అందజేశారు. దుర్గా ప్రసాద్ రావు తండ్రి నల్లగుళ్ల వెంకటేశ్వర్లు జ్ఞాపకార్థం వీటిని విద్యార్థులకు దుర్గాప్రసాద్ తల్లి నాంచారమ్మ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ రాష్ట్ర మత్స్యకార వికాస విభాగ కార్యదర్శి లంకె యుగంధర్ రావు మాట్లాడుతూ తండ్రి జ్ఞాపకార్థం ఈ విధంగా విద్యార్థులకు అవసరమైన పుస్తకాలను అందించడం అభినందనీయమని తెలిపారు. దాతలను పాఠశాల ఉపాధ్యాయులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు దామోదర్ రావు, పేరెంట్స్ కమిటీ చైర్మన్ చిలకలపూడి బాలాజీ, గ్రామ ప్రముఖులు అంద్రాజు శ్రీనివాసరావు, నాగిడి మెహర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## సెంట్రల్ వాటర్ కమిషన్ స్వామి నాయుడు బృందం మడిచర్ల లో పర్యటన



**హనుమాన్ జంక్షన్,జూన్ 26 (వార్తాప్రభ) :** బాపులపాడు మండలం మడిచర్ల గ్రామపంచాయతీలో సెంట్రల్ వాటర్ కమిషన్ ఢిల్లీ బృందం ఏ.స్వామి నాయుడు గురువారం గ్రామం లోని కంపసాటి రాజారావు ఇంటిదగ్గర ఉపాధి హామీ పథకం నిధుల ద్వారా మంజూరు చేయబడి నిర్మాణం చేసి ఉన్న వ్యక్తిగత మ్యాజిక్ సోక్ పిట్టు పనిని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఇంఛార్జి ఎంపీడీవో త్రినాధరావు , ఏ పి డి లక్ష్మిరెడ్డి, అడిషనల్ ప్రోగ్రాం ఆఫీసర్ సేవా అశోక్ కుమార్, జూనియర్ ఇంజనీర్ కె.నాగరాజు, సాంకేతిక సహాయకులు సిహెచ్ సాయి తేజ, వి.వినయ్, పంచాయతీ కార్యదర్శి ఆంజనేయులు, ఫీల్డ్ అసిస్టెంట్ టి.సుజాత మరియు సచివాలయ సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

## కడప సమాచార శాఖ నూతన ఏ.డి.కి శుభాకాంక్షలు తెలిపిన జాప్ నేతలు



**కడప,జూన్ 26 (వార్తాప్రభ) :** కడప జిల్లా నూతన సమాచార శాఖా ఏ.డి. గా పదవి బాధ్యతలు ను చేపట్టిన పద్మజా, డివిజనల్ పి.అర్.ఓ.సునిల్ కుమార్ లను మర్యాదాపూరకంగా వారిని కలిసి జాప్ నాయకులు పూల బొక్కెను,ఇచ్చి సత్కరించిచారు.జర్నలిస్ట్ అసోసియేషన్ అఫ్ ఆంధ్రప్రదేశ్ (జాప్) రాష్ట్ర ఉపాధ్యక్షుడు సి. రాజారెడ్డి మరియు జాప్ జిల్లా నాయకులు జార్జి, ఎస్వీ రమణ, గంగయ్య తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా జాప్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాజారెడ్డి వారితో మాట్లాడుతూ పాత్రికేయులు కు సమాచార శాఖాధికారులకు మంచి సత్ సంబదాలు ఉన్నప్పుడే ఇరువురు కూడా తమ ఉద్యోగ బాధ్యతలు ను విజయవంతంగా నిర్వహిస్తారన్నారు. లికావున ఈ విషయం లో మీ సహకారం మాకు, అలానే మా సహకారాన్ని శాఖాదికారులకు తప్పకుండా అందిస్తామనీ జాప్ నేతలు పేర్కొన్నారు. ఎప్పటికప్పుడు ప్రభుత్వం నుంచి వచ్చే సంక్షేమ పథకాలు, కార్యక్రమాల సమాచారాన్ని త్వరగా పాత్రికేయులకు తేలయజేస్తామని ఈ సందర్భంగా ఏ.డి పద్మజా అన్నారు.

## మాదక ద్రవ్యాలకు నో చెప్పాలి



**పోడూరు,జూన్ 26 (వార్తాప్రభ) :** మాదక ద్రవ్యాలకు నో చెప్పాలని ప్రధానోపాధ్యాయులు కొల్లాబత్తుల సూర్య కుమార్ అన్నారు. మత్తు పదార్థాల నిర్మూలన వారోత్సవాల్లో భాగంగా మినిస్ట్రీ ఆఫ్ సోషల్ జస్టిస్ ఎంపోర్మెంట్, గవర్నమెంట్ ఆఫ్ ఇండియా నషా భారత్ ముక్తి 'మాదక ద్రవ్యాలకు నో చెప్పండి' అనే నినాదంతో ఇచ్చిన ప్రతిజ్ఞను మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల చింతలగరువు నందు గురువారం విద్యార్థులు మరియు తల్లులచే సూర్య కుమార్ ప్రతిజ్ఞ చేయించారు. నషా ముక్త్ భారత్ అభియాన్ నుండి ఆన్లైన్ సర్టిఫికెట్ ని పొందారు. ఈ సందర్భంగా సూర్య కుమార్ మాట్లాడుతూ గంజాయి, గుట్కా, బ్రౌన్ సుగర్ వంటి మత్తుని కలిగించి ఆరోగ్యానికి హాని చేసే మాదక ద్రవ్యాల నిర్మూలనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములై భవిష్యత్ తరాలకు ఆరోగ్య భారత్ ని అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుడు మట్టా నాగరాజు, విద్యార్థులు మరియు తల్లులు పాల్గొన్నారు.




## తెలుగు యువత రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ హసీమ్ బేగ్ కి "ఉత్తమ కార్యకర్త" అవార్డు







**విజయవాడ,జూన్ 26 (వార్తాప్రభ) :** రాష్ట్ర తెలుగు యువత ఉపాధ్యక్షులు డాక్టర్ హసీమ్ బేగ్ కి "ఉత్తమ కార్యకర్త" అవార్డు పొందారు. ఈ సందర్భంగా డాక్టర్ హసీమ్ బేగ్ కి ఉత్తమ కార్యకర్తగా అవార్డు ను మంత్రి లోకేష్ అందజేసారు. ఈ మేరకు మచిలీపట్నం ముఖ్య నాయకులు, ముఖ్య కార్యకర్తలతో తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వాల్లో తనకంటూ రాష్ట్ర స్థాయిలో ఓ ముద్ర వేసిన రాష్ట్ర తెలుగు యువత ఉపాధ్యక్షులు డాక్టర్ హసీమ్ బేగ్ కి ఉత్తమ కార్యకర్తగా అవార్డు నారా లోకేష్ చేతుల మీదుగా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మంత్రి కొల్లు రవీంద్ర , మాజీ పార్లమెంట్ సభ్యులు ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు, కృష్ణాజిల్లా ఇన్చార్జి మినిస్టర్ వాసంశెట్టి సుభాష్, ఏపీ జోనల్ 3 కోఆర్డినేటర్ మాజీ ఎమ్మెల్సీ రామరాజు తదితరులు పాల్గొన్నారు.

## 65 సంవత్సరాల పైబడిన వారి ఇంటికే రేషన్ పంపిణీ



**కోడూరు,జూన్ 26 (వార్తాప్రభ) :** రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు 65 సంవత్సరాలు పైబడిన వారందరికీ కూడా ఈనెల 26వ తేదీ నుండి 30 తేదీ వరకు జులై నెలకు సంబంధించి ఇంటికి వెళ్లి రేషన్ అందించాలని ఆదేశాల మేరకు కోడూరు మండలంలోని రేషన్ డీలర్లు కార్డు దారుల ఇంటికి వెళ్లి నిత్యవసర వస్తువులను పంపిణీ చేశారు. కోడూరు మండల వ్యాప్తంగా 34 రేషన్ డిపోల ద్వారా గురువారం నుండి నిత్యవసర వస్తువులు పంపిణీ చేస్తున్నారు. ఐదు రోజుల ముందుగానే ఇంటికే రేషన్ పంపించడం పట్ల వృద్ధులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# ఘనంగా వైసీపీ పెద్ద మద్ది రెడ్డి జన్మదిన వేడుకలు



**విస్సన్నపేట జూన్ 26 :(వార్తా ప్రభ ప్రతినిధి)** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తిరువూరు ఏఎంసీ మాజీ చైర్మన్ మద్ది రెడ్డి సూర్యనారాయణ రెడ్డి జన్మదిన ఉత్సవ మహోత్సవ వేడుకలను ఆయన అభిమానులు ఘనంగా నిర్వహించారు. పోల్ మేనేజ్మెంట్ లో అపార అనుభవం కలిగిన ఆయన గత రెండు పర్యాయాలు మండల ప్రజా పరిషత్ జడ్పిటిసి ఎన్నికలతో గ్రామపంచాయతీ అసెంబ్లీ ఎన్నికలతో పాటు నవ్యాంధ్ర తొలి మరియు మలి తిరువూరు శాసనసభ్యునిగా కొక్కిలిగడ్డ రక్షణ నిధి తిరువూరు నియోజకవర్గం కోటపై వైసీపీ విజయ పతాకాన్ని ఎగరవేసేందుకు విసన్నపేట మండలంలో కర్త కర్మ క్రియ సూర్యనారాయణ రెడ్డి అలియాస్ సూరి రెడ్డి అన్నది జగమెరిగిన సత్యమే. వార్డు స్థాయి నుండి సర్పంచ్ ఎంపీటీసీ ఏ ఎన్నికలలో అయినా కాండేట్ ను నిలబెట్టాలంటే సామాజిక ఆర్థిక రాజకీయ సమీకరణలతో పాటు ఎన్నికల్లో గెలిచిన తర్వాత ప్రజలకు అందించే సేవలను ఏ స్థాయిలో చేయగలరన్న విషయాలను కూడా ముందస్తుగా సమీకరణలు సేకరించి సెలక్షన్ చేయటం అనేది సూరి రెడ్డికి వెన్నతో పెట్టిన విద్యని సర్వత్రా అంటూ ఉంటారు. అందరూ ఆనందంగా ఉండాలని వారందరితో మమేకమై మనం ఉండాలని కోరుకునే వాళ్లలో ఆయనను అగ్ర గన్యుడుగా చెప్పవచ్చు. కులమత రాజకీయాలకు అతీతంగా నేనున్నానని భరోసా ఇచ్చే మహోన్నతుడు అని ఆయన 60 ఏళ్ల రాజకీయ ప్రస్థానం గురించి అందరూ కథలు కథలుగా చెప్పుకుంటూ ఉంటారు. గుడులు బడులు మసీదులు విద్యా వైద్య రంగాల అభివృద్ధికి ఆయన ఎన్నో బిల్డింగులు కట్టించడం ఎడమ చేతికి తెలియకుండా కుడి చేతితో గుప్త దానాలు చేయడంలో అభినవ కర్ణుడిగా ఆయనను అభివర్ణిస్తూ ఉంటారు . వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావం నుండి నేటి వరకు ఆయన కనుసన్నలో విస్సన్నపేట మండలం నడుస్తుందంటే ఆయనకు ఆయనే సాటి అని చెప్పుకోవడానికి ప్రత్యక్ష సాక్షాలు ఎన్నెన్నో ఉన్నాయి. పుట్టినరోజు కార్యక్రమం పురస్కరించుకొని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జిల్లా నాయకులు కార్యకర్తలు ఫేస్బుక్ వాట్సాప్ ఇన్స్టాగ్రామ్ టెలిగ్రామ్ ఎక్స్ తదితర మాధ్యమాలలో పరోక్షంగా పోస్టులు పెడుతుంటే మరి కొందరు ప్రత్యక్షంగా జన్మదినోత్సవ కేకులు కట్ చేసి సంబరాలు చేసుకోవడం జరిగింది. తాత కుంట్ల గ్రామ సర్పంచ్ పి వెంకటేశ్వరరావు, ఎస్ కే కాళీషావలి, జే అశోక్ కుమార్ కే విష్ణువర్ధన్ రావు ప్రదీప్ గోపాలకృష్ణ చాంద్ భాషా, కృష్ణ, బూజు మా తదితరులు కేక్ కటింగ్ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# జులై 9న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి.

***సి.ఐ.టీ.యు. జిల్లా కార్యదర్శి ఎ కమల***



**పెనుగంచిప్రోలు, జూన్ 26( వార్త ప్రభ)** జులై 9న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి.లేబర్ కోడ్ లను రద్దు మరియు ఇతర సమస్యల పరిష్కారానికై జులై 9 జరిగే దేశవ్యాప్త సమ్మెలో, పెద్ద ఎత్తున కార్మికుల పాల్గొని జయప్రదం చేయాలని, సిఐటియు జిల్లా కార్యదర్శి ఎ.కమల పిలుపునిచ్చారు.గురువారం పెనుగంచిప్రోలు లో సిఐటియు మండల సమావేశం పెనుగంచిప్రోలు సీఐటియు కార్యాలయంలో టి. సత్యవతి అధ్యక్షతన నిర్వహించారు.సమావేశం కు హాజరైన కమల ఈ సందర్భంగా మాట్లాడుతూ ,కేంద్రాల్లోని మోడీ నేతృత్వంలోని బిజెపి ప్రభుత్వం ప్రతిపాదించిన లేబర్ కోడ్ లకు వ్యతిరేకంగా కేంద్ర కార్మిక సంఘాలు స్వతంత్ర సమైక్య ప్రజా సంఘాలు, జులై 9 తలపెట్టిన దేశ వ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.. ప్రభుత్వ ఉద్యోగులు అనే పేరుతో ఆశ ,అంగన్వాడి వర్కర్లకు ఇచ్చే సంక్షేమ పథకాలలో ముఖ్యమైన వితంతు పెన్షన్లు, ఒంటరి మహిళా పెన్షన్లు నిలిపివేశారు అన్నారు. స్కీన్ వర్కర్లుగా ఉన్న అంగన్వాడి, మధ్యాహ్న భోజనం, ఆశా వర్కర్లకు పిఎఫ్, ఈఎస్ఐ, గ్రాట్యుటీ ,పెన్షన్, లాంటి చట్టాలు ఏమీ వర్తించడం లేదని ,కనీసం వేతనం కూడా లేక ఇబ్బందులు పడుతున్నారు అన్నారు. ఏ చట్టాలు వర్తించని కనీస వేతనం లేని వాళ్ళు ఎలా ప్రభుత్వ ఉద్యోగులు అవుతారని, ఆ పేరుతో ప్రభుత్వ సంక్షేమ పథకాలకు కోత పెట్టం ఎంతవరకు సమంజసం ప్రశ్నించారు .ఇచ్చే జీతాలు కూడా మధ్యాహ్నం భోజనం కార్మికులకు నెలనెలా సక్రమంగా రాక ఆర్థికంగా ఇబ్బందులుఎదుర్కొంటున్నారన్నారు. అంతే కాకుండా బిల్డింగ్ కార్మికులు సంక్షేమ బోర్డు పోరాడు సాధించుకున్నారని, కానీ ఆ సంక్షేమ బోర్డు ద్వారా అమలు చేయాల్సినటువంటి నిధులను పక్కదారి పట్టించి, క్లెయిమ్స్ పెండింగ్లో పెట్టటం సరి అయింది కాదని, బిల్లింగ్ వెల్ఫేర్ బోర్డును వెంటనే పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు.. ఈ నేపథ్యంలో కార్మికులను, ఉద్యోగులను మరింత అభద్రత లోకి నెట్టిన లేబర్ కోడ్స్ రద్దు చేయాలని,కనీస వేతనం 26,000, ఇవ్వాలని ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ ఆపాలని, సమాన పనికి సమాన వేతనం, స్కీం వర్కర్లను కార్మికులుగా గుర్తించి, చట్టబద్ధమైన సౌకర్యాలు కల్పించాలని ,అసంఘటిత కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని కోరుతూ, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఉద్యోగ కార్మిక వ్యతిరేక వైఖరిని నిరసిస్తూ, జోన్ 9వ తేదీన జరిగే దేశ వ్యాప్త సమ్మె లో భాగంగా, అన్ని పట్టణ ,మండల, పారిశ్రామిక కేంద్రాల్లో జరిగే ప్రదర్శన సభలలో పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పెనుగంచిప్రోలు మండల కార్యదర్శి ధారా నాగేశ్వరరావు,,ఆశా వర్కర్ల యూనియన్ నాయకులు, పి. సుజాత బి అనూష ఎం సావిత్రి,బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు బత్తుల నరసింహారావు, మధ్యాహ్న భోజన యూనియన్ నాయకులు బి. వరలక్ష్మి, కె. రాణి కె. తేరేజమ్మ వేల్పుల జానకమ్మ తదితరులు పాల్గొన్నారు.

# బొడ్డుపల్లిని వరించిన ప్రధాన కార్యదర్శి పదవి!!

● బిజెపి కార్యకర్తకు క్రియాశీలక పోస్టు ● సంస్థాగత ఎన్నికల్లో బిజెపి ప్రభంజనం సృష్టిస్తుంది ● గడపగడపకు కమలం పరిమళాన్ని చేరుస్తా ● భాజపా తిలక్ మండల ప్రధాన కార్యదర్శి బొడ్డుపల్లి రంజిత్ కుమార్



**పెద్దపల్లి/ గోదావరిఖని: జూన్ 26 (వార్తాప్రభ ప్రతినిధి)**భారతీయ జనతా పార్టీలో 15 సంవత్సరాలుగా కరుడుగట్టిన కార్యకర్తగా క్రియాశీలక పాత్ర పోషిస్తున్న రామగుండం నగర పాలక సంస్థ 32వ డివిజన్ ప్రాంతానికి చెందిన బొడ్డుపల్లి రంజిత్ కుమార్ తిలక్ మండల ప్రధాన కార్యదర్శిగా ఎన్నిక అయినారు. నియామక ఉత్తర్వు పత్రాలను భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు కర్ర సంజీవరెడ్డి ప్రధాన కార్యదర్శి రంజిత్ కు అందజేశారు. ఎన్నిక అయిన అనంతరం రంజిత్ మీడియాతో మాట్లాడుతూ..... సంస్థాగత ఎన్నికల్లో బిజెపి ప్రభంజనం సృష్టిస్తుంది అని ఆశాభావం వ్యక్తం చేశారు. గడపగడపకు కమలం పరిమళాన్ని చేరుస్తా అని తెలిపారు. మోడీ పాలన ఆదర్శంగా తెలంగాణ రాష్ట్రంలో సైతం పార్టీ ప్రభుత్వ ఏర్పాటు కోసం సామాన్య కార్యకర్త వలె అహర్నిశలు కృషి చేస్తానని చెప్పారు. తన నియామకానికి సహకరించిన సంధ్యారాణి, హనుమంత్, మహేష్, సంజీవ్ తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు.

# సే నో టూ డ్రగ్స్!!

● పోలీస్ ఆధ్వర్యంలో ఇంటర్నేషనల్ యాంటీ డ్రగ్స్ డే ● భవిష్యత్తుపై ఫోకస్ పెట్టి చెడు అలవాట్లు దూరం పెట్టాలి ● డ్రగ్ అలవాటు మీ పాలిట యమపాశాలు ● మత్తు పదార్థాలు మనుషుల ఆరోగ్యాలను నిర్వీర్యం చేస్తుంది ● గోదావరిఖని ఏసిపి మడత రమేష్ గౌడ్





**పెద్దపల్లి/ గోదావరిఖని: జూన్ 26 (వార్తాప్రభ ప్రతినిధి)**డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మించాలని.. మాదకద్రవ్యాల నిర్మూలన అందరి బాధ్యత అని గోదావరిఖని ఏసిపి మడత రమేష్ గౌడ్ అన్నారు. ఈ మేరకు గురువారం ఇంటర్నేషనల్ యాంటీ డ్రగ్స్ డే సందర్భంగా గోదావరిఖని పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులచే సే నో టూ డ్రగ్స్ అనే అంశంపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మించేందుకు యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండి, ఉజ్వల భవిష్యత్ కోసం బాటలు వేసుకోవాలని ఏసిపి పిలిపునిచ్చారు. మాదకద్రవ్యాలతో జరిగే నష్టాలను వివరించారు. చదువుకునే వయసులో యువత చెడు వ్యసనాలకు గురికాకుండా క్రమశిక్షణతో మంచి ఆశయాలతో భవిష్యత్తులో ఉన్నత స్థానానికి చేరుకోవాలని సూచించారు. డ్రగ్ అలవాటు మీ పాలిట యమపాశాలుగా మారుతాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సేక్రేడ్ హార్ట్ హైస్కూల్, ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు, టీచర్లు, ఒకటవ పట్టణ పోలీస్ అధికారులు, సిబ్బంది, రామగుండం ట్రాఫిక్ పోలీస్ పాల్గొన్నారు.

# సేవాలాల్ సేన రాష్ట్రస్థాయి సామాజిక,రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయండి

**రాష్ట్ర అధ్యక్షులు ఇస్లావత్ లక్ష్మణ్ నాయక్**



**భద్రాద్రి కొత్తగూడెం జూన్ 26 :(వార్తా ప్రభ ప్రతినిధి)** కొత్తగూడెం.సేవాలాల్ సేన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు ధరావత్ సురేష్ నాయక్ అధ్యక్షతన జిల్లా కేంద్రంలో పోస్ట్ ఆఫీస్ సెంటర్ లో సేవాలాల్ సేన రాష్ట్రస్థాయి సామాజిక రాజకీయ శిక్షణ తరగతుల కరపత్రాలను ఆవిష్కరించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సేవాలాల్ సేన జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్, TGTTF రాష్ట్ర అధ్యక్షులు ఇస్లావత్ లక్ష్మణ్ నాయక్, సేవాలాల్ సేన రాష్ట్ర ఉపాధ్యక్షులు రవి రాథోడ్ పాల్గొన్నారు అనంతరం వారు మాట్లాడుతూ గిరిజన జాతి కోల్పోతున్న సాంప్రదాయ సంస్కృతిని పరిరక్షిస్తూ రాజ్యాంగం లో గిరిజనులకు కల్పించిన హక్కులు మరియు బహుజన వర్గాల అభివృద్ధికై సమానత్వం సమన్యాయం అనే నినాదంతో రాజ్యాధికార సాధనే లక్ష్యంగా సేవాలాల్ సేన ఉద్యమాలు చేస్తున్నదని అన్నారు. గిరిజనులకు రాజ్యాంగం కల్పించిన చట్టాలను పోరాడి సాధించిన రిజర్వేషన్లు ప్రభుత్వ పాలకులు యుహాత్మకంగా రాజకీయ పలుకుబడిని ఉపయోగించుకొని ఒక్కొక్కటిగా తుంగలో తొక్కుతూ అన్ని రంగాలలో తూట్లు పొడిచే పనిలో నిమగ్నమయ్యారని స్పష్టమవుతున్నదని అన్నారు. జూన్ 28 29 తేదీలలో డాన్ బాస్కో హాల్ ప్రగతి నగర్ రామంతపూర్ హైదరాబాద్ యందు జరుగు సేవాలాల్ సేన రాష్ట్రస్థాయి సామాజిక, రాజకీయ శిక్షణ తరగతులలో ఎంతోమంది నికార్సైన సేవాలాల్ సేన సైనికులను తయారు చేసి ఈ రాష్ట్రంలో బంజారాలకు జరుగుతున్న అన్యాయాలపై బలంగా ఉద్యమించడానికి సేవాలాల్ సేన సైనికులు శిక్షణ తీసుకుంటారని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో సేవాలాల్ సేన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు ధరావత్ సురేష్ నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి లావుడియా వెంకటేష్ నాయక్, జిల్లా అధికార ప్రతినిధి బానోతు నాగరాజు నాయక్, జిల్లా సహాయ కార్యదర్శి జరుపల లాలు నాయక్, జూలూరుపాడు మండల అధ్యక్షులు బానోతు లక్ష్మణ్ నాయక్, అనిల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు

# "వార్తా ప్రభ" ప్రతినిధితో దురుసుగా మాట్లాడిన సర్కిల్ 20 డిప్యూటీ కమిషనర్

**శేరిలింగంపల్లి,జూన్ 26 (వార్తాప్రభ):** పలు పత్రికల్లో అక్రమ నిర్మాణాలపై వస్తున్న వార్త కథనాలపై వివరణ కొరకు వెళ్లిన "వార్తాప్రభ" ప్రతినిధితో శేరిలింగంపల్లి సర్కిల్ 20 డిప్యూటీ కమిషనర్ వి.ప్రశాంతి దురుసు గా ప్రవర్తించారు. నేను కొత్తగా వచ్చాను... నాతో ఏం మాట్లాడుతారు మీరు. మీకు చెప్పాల్సిన అవసరం లేదంటూ బాధ్యతారహితంగా స్పందించడం గమనార్హం.ఏ విషయమైనా ఉంటే జోనల్ కమిషనరిని అడగండి.నా దగ్గర అడగొద్దు." అంటూ ఒత్తిడిని ఎటో మళ్లించేందుకు ప్రయత్నించిన తీరు విశేషం. ప్రభుత్వ ఉద్యోగిగా ప్రజలకు సేవ చేయాల్సిన వారు,తన దగ్గరేమీ లేదంటూ చేతులెత్తేయడం పట్ల విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.స్థానికులు మాట్లాడుతూ "ఇలా పాలకులు చేతులు దులిపితే,అక్రమ కట్టడాలు ఎలా ఆగుతాయి? ప్రభుత్వ శాఖలు ప్రజలకు పనిచేయకపోతే,వీరి అవసరం ఏమిటి?" అంటూ ప్రశ్నిస్తున్నారు ప్రజలు. ఈ విభాగం ఉండటానికే లాభం ఏంటని ప్రజలు మండిపడుతున్నారు.ప్రభుత్వం తక్షణమే స్పందించాలని లేకపోతే శేరిలింగంపల్లి అక్రమాలకు అడ్డాగా మారిపోవడం ఖాయం ప్రజలు అంటున్నారు.

# మాదక ద్రవ్యాల వ్యతిరేక ర్యాలీలో



**కాకినాడ జూన్ 26 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ముఖ్య మంత్రి నారా చంద్రబాబు ఆదేశాలతో ప్రపంచ మాదక ద్రవ్యాలు వ్యతిరేక దినోత్సవం పురస్కరించుకొని జిల్లా కలెక్టరు, జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో, కాకినాడ జిల్లా పోలీసు కార్యాలయం నుండి భానుగుడి సెంటర్ వరకు మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా భారీ ర్యాలీని నిర్వహించారు.ర్యాలీ అనంతరం భానుగుడి సెంటర్లో బహిరంగ సభ జరిగింది.కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ మాట్లాడుతూ డ్రగ్స్ నిర్మూలనలో పోలీసుల కృషి ప్రశంసనీయం. అని అన్నారు.ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ మాట్లాడుతూ యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని అన్నారు.జిల్లా కలెక్టరు షన్మోహన్ సగిలి మాట్లాడుతూ డ్రగ్స్ సమాచారం ఇచ్చినవారికి ప్రతి నెల ప్రశంసాపత్రం, బహుమతి ఇవ్వడం జరుగుతుంది అని అన్నారు.డ్రగ్స్ కేసుల్లో దొరికితే ఉద్యోగ, విదేశీ అవకాశాలు కోల్పోతారని అనుమానం వచ్చినా 1972 టోల్ ఫ్రీ నంబరుకు సమాచారం ఇవ్వాలని జిల్లా సూచించారు.భానుగుడి సెంటర్లో జిల్లా ఎస్పీ ప్రజలతో, అధికారులతో మాదకద్రవ్యాలపై ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ,కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ, జిల్లా కలెక్టరు షాన్ మోహన్ సగిలి, పోలీసు సూపరింటెండెంట్ జి. బిందు మాధవ్, నిషేధ ,ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ రేణుక, జిల్లా నిషేధ ఎక్సైజ్ సూపరింటెండెంట్ కృష్ణ కుమారి, మజిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. నరసింహ నాయక్, ప్రభుత్వ సామాన్య ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. లావణ్య కుమారి, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ అధ్యక్షుడు డా. ఎం. పవన్ కుమార్, డా. వాడ్రెవు రవి, డ్రగ్స్ నోడల్ ఆఫీసర్ డా. వరప్రసాద్,జిల్లా అధికారులు, వైద్యులు, వైద్యాధికారులు, సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు,ఈగి టీమ్స్ పాల్గొన్నారు

వార్తా ప్రభ

# హైదరాబాద్

## ఆటలలో గెలుపు, ఓటముల కన్నా పాల్గొనటమే గొప్ప సందేశం

● కాంగ్రెస్ ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్



**శేరిలింగంపల్లి,జూన్ 26 (వార్తాప్రభ):**శేరిలింగంపల్లి నియోజకవర్గం లోని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యులు,శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మరియు మాధాపూర్ డివిజన్ కార్పొరేటర్ వి.జగదీశ్వర్ గౌడ్ చందనగర్లోని పీజేఆర్ స్టేడియం లో నిర్వహించిన జిహెచ్ఎంసి కార్పొరేటర్ల క్రీడోత్సవం 2025 లో చందానగర్ డిప్యూటీ కమిషనర్ మోహన్ రెడ్డి,ఏసిపి నాగిరెడ్డి ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమం ఆరోగ్యకరమైన జీవనశైలి,స్నేహభావం మరియు నాయకత్వ విలువలను ప్రోత్సహించేందుకు నిర్వహించబడింది.గెలుపు లేదా ఓటమికంటే పాల్గొనడం గొప్పది అనే సందేశాన్ని ఈ క్రీడలు అందిస్తున్నాయి.ఆటలో స్ఫూర్తి మిన్న,విజయం కన్నా విలువైనది అని పేర్కొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి

***ఓల్డ్ బోయిన్ పల్లి డివిజన్ లో పర్యటించిన ఎంపీ ఈటెల, వడ్డేపల్లి రాజేశ్వరరావు***



**కూకట్ పల్లి,జూన్ 26(వార్తాప్రభ):**మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ ఓల్డ్ బోయిన పల్లి డివిజన్ పరిధిలోని రాజరాజేశ్వరి నగర్ కాలనీలో పర్యటించారు.ఈ సందర్భంగా ఆయన స్థానిక ప్రజలతో కలిసి కాలనీలోని సమస్యలను పరిశీలించారు. ముఖ్యంగా రోడ్ల దుస్థితి, డ్రైనేజీ సదుపాయాల లోపం,తాగునీటి కొరత, రాత్రి సమయంలో ఆకతాయిల అవాంఛనీయ ప్రవర్తన వంటి సమస్యలపై ప్రజలు ఆయన దృష్టికి తీసుకువచ్చారు.ఈటల రాజేందర్ సమస్యల పట్ల సానుభూతితో స్పందిస్తూ, తగిన చర్యలు తీసుకునే విధంగా అధికారులకు సూచనలు ఇస్తానన్నరు. ప్రజల సమస్యల పరిష్కారానికి బీజేపీ పార్టీ ఎప్పుడూ కట్టుబడి ఉంటుందని ఆయన హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు పాల్గొన్నారు. స్థానిక నాయకులు, కాలనీవాసులు పెద్ద ఎత్తున హాజరై తమ సమస్యలను వినిపించారు.

## చిత్తారమ్మ దేవాలయం సుందరీకరణ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే





**కూకట్ పల్లి,జూన్ 26(వార్తాప్రభ):**కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కూకట్ పల్లి లోని చిత్తారమ్మ దేవాలయం సుందరీకరణ పనులను గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూకట్ పల్లి లోని పురాతన ఆలయాలను పునర్నిర్మించి అన్ని మౌలిక సదుపాయాలకు ఇబ్బంది లేకుండా చేస్తున్నామని దేవాలయాలు బాగుంటేనే ఊరు బాగుంటుందని దైవభక్తి మనుషుల్లో మానవత్వాన్ని పెంచుతుందని అన్నారు.

## ప్రైవేటు బస్సు బోల్తా 30 మందికి గాయాలు

**నాగర్ కర్నూల్, జూన్ 26(వార్తాప్రభ)**అమ్రాబాద్ మండలం దోమలపెంట ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో ప్రవేట్ ఆర్టీసీ బస్సు బోల్తా పడ్డది.... అందులో ప్రైస్ ని ఇస్తున్న ముగ్గు 30 మందికి గాయాల పాలయ్యారు... గాయపడ్డ అందరిని కర్నూలు జిల్లా సున్నిపెంట ప్రభుత్వాసుపత్రికి తరలించారు... జనగామ నుంచి శ్రీశైలం వెళ్తున్న ప్రైవేట్ టూరిస్ట్ బస్సు అదుపుతప్పి బ్రేకులు ఫెయిల్ అయి కొండను ఢీ కొట్టడంతో బోల్తా పడి ప్రమాదం జరిగింది...

# ఎడిటోరియల్

## జగన్‌లో అప్పటి ఊపు... ఉత్సాహం ఇప్పుడెక్కడ ... ?

వైసిపి అధినేత మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిలో ఊపు ఉత్సాహం కరువైందా? అంటే అవుననే సమాధానం వినిపిస్తుంది. సహజంగా జగన్ రాజకీయంగా ఏం మాట్లాడినా.. ఎవరిపై విమర్శలు చేసినా చాలా ఉత్సాహంగా ఉంటారు. ఉత్సాహంగా వ్యాఖ్యానిస్తారు. కానీ, తాజాగా బుధవారం జరిగిన పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో మాత్రం ఆయన చాలా నిరుత్సాహంగా కనిపించారు. ఆయన మాట్లాడే విధానం, మాట్లాడే తీరు గమనిస్తే జగన్లో స్పష్టంగా తేడా కనిపించింది.మరి ఈ తేడా ఎందుకు వచ్చింది.. అంటే ప్రస్తుతం ఆయన చుట్టూ అనేక కేసులు ముసురుకున్నాయి. ప్రధానంగా ఆయన ఇంటి నుంచి కారును పోలీసులు తీసుకువెళ్లడంపై మానసికంగా ఆయన ఇబ్బంది పడుతున్నట్టు తెలుస్తోంది. సహజంగా కేసు పెట్టి అందులో జగన్ పేరు చేర్చడంపై కంటే కూడా వ్యక్తిగతంగా ఆయన ఇంటి నుంచి కారు తీసుకెళ్లడాన్ని జగన్ కొంచెం ఫీల్ అవుతున్నారని సమాచారం. దీనికి తోడు పార్టీ నాయకుల పై వరుసగా నమోదు అవుతున్న కేసులు కూడా జగన్‌ను ఇబ్బంది పెడుతున్నాయి.పైకి గంభీరంగా ఉన్నా.. అరెస్టయిన వారిని బయటకు తీసుకురాలేని పరిస్థితి వంటి పరిణామాలు కూడా మానసికంగా జగన్ ను కుంగ తీస్తున్నాయని చెప్పాలి. సహజంగా ధైర్యం, సాహసం వంటి వాటికి జగన్ పేరును పర్యాయపదంగా చెబుతారు. కానీ, మారుతున్న కాలం.. మారుతున్న పరిస్థితులు వంటివి జగన్ను ఆ దిశగా నడిపించడంలో కాస్త వెనుకబాటు కనిపించింది. ఇదే సమయంలో నిరుత్సాహానికి కారణం కూడా అదేనని చెప్పాలి. దీనికి తోడు ఏడాది కాలంలో కూటమిలో అనైక్యత చోటు చేసుకుంటుందని అనుకున్నారు.అంతేకాదు.. ఎక్కడో ఒక చోట విభేదాలు వస్తాయని జగన్ అంచనా వేసుకున్నారు. కానీ అలా జరగలేదు. పైగా కూటమి బలంగా ఉందన్న సంకేతాలు తాజాగా జరిగిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం ద్వారా స్పష్టమైంది. ఇది కూడా జగన్కు మానసిక ఆవేదనను పెంచిందని చెప్పాలి. ఎలా చూసుకున్నా రాజకీయంగా జగన్ కి ఇప్పుడు ఒక సంక్లిష్ట పరిస్థితి అయితే ఏర్పడిందనేది పరిశీలకులు చెబుతున్న మాట. అందుకే ఆయనలో ఊపు, ఉత్సాహం కొరవడిందని అంటున్నారు. మరి ఏం జరుగుతుందో చూడాలి.

## నేడు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేయనున్న ఎమ్మెల్యే సుజనా చౌదరి



**విజయవాడ పశ్చిమ జూన్ 26 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఎమ్మెల్యే సుజనా చౌదరి శుక్రవారం పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేయనున్నారని ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ తెలిపారు శుక్రవారం ఉదయం 43 వ డివిజన్ ఐరన్ యార్డు, బైపాస్ రోడ్డు ప్రాంతంలోని స్ట్రామ్ వాటర్ డ్రైన్లకు 54,55, డివిజన్ల లో పంజా సెంటర్ , నైజాం గెట్, పెద్ద సత్తార్ వీధి అదేవిధంగా 39 వ డివిజన్ లోని వినాయక టెంపుల్, అండమాని బ్రహ్మయ్య వీధి, పార్థసారధి వీధులలోనీ స్ట్రామ్ వాటర్ డ్రైన్లకు, కల్వర్టులు, అవుట్ ఫాల్ డ్రైన్లకు రూ 7 కోట్లతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే సుజనా చౌదరి శంకుస్థాపన చేయనున్నారని ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ తెలిపారు. అనంతరం చిట్టినగర్ లోని మోతి మసీద్ ప్రాంగణంలో కూటమి ప్రభుత్వ ఏడాదిపాలనలో జరిగిన అభివృద్ధి సంక్షేమం గురించి ప్రజలతో మమేకమై ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొంటారని అన్నారు...

## ఆంధ్రప్రదేశ్ జూనియర్ సాఫ్ట్ టెన్నిస్ జట్ల ఎంపిక

**20వ జాతీయస్థాయి జూనియర్ సాఫ్ట్ టెన్నిస్ టోర్నీకి రాష్ట్ర జట్లు**



**విజయవాడ పశ్చిమ జూన్ 26 :(వార్తా ప్రభ ప్రతినిధి)**హర్యానాలోని పంచాకులలో 26 నుండి 30 వరకు జరుగనున్న 20వ జాతీయస్థాయి జూనియర్ సాఫ్ట్ టెన్నిస్ ఛాంపియన్ షిప్ కు ఆంధ్రప్రదేశ్ జట్లు పయనమైనట్లు ఆంధ్రప్రదేశ్ సాఫ్ట్ టెన్నిస్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి డి.దిలీప్ కుమార్ తెలిపారు. ఐదు రోజుల పాటు జరిగే ఈ ఛాంపియన్ షిప్ లో ఆంధ్రప్రదేశ్ బాలుర, బాలికల జట్లు ప్రాతినిత్యం వహిస్తున్నాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా జట్టు సభ్యులను అధ్యక్షులు వి.శ్రీనుబాబు, కోశాధికారి బి.నీరజ, తదితరులు శుభాకాంక్షలు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ జట్టు సభ్యుల వివరాలు ఇలా ఉన్నాయి. బాలుర విభాగంలో ఎస్.ఆరోన్ రోనల్ డిన్ హెూ, వి.విజ్ఞానందరెడ్డి (అనంతపురం), ఎమ్.రేవంత్, బి.మురళీ నాగ వెంకట కార్తీక్, పీ.వి.చిన్వాస్ (ఎన్టీఆర్ జిల్లా), షేక్ తాంజీల్ (కృష్ణాజిల్లా), ఎమ్.సుధనవ్ రవి నందన్ (నెల్లూరు), ఎస్.చరణ్ కుమార్ (గుంటూరు), బాలికల విభాగంలో ఏ.శ్రీ వైశాలి, సిహెచ్.గీత ప్రీతి (కృష్ణాజిల్లా), సిహెచ్.చైతన్య శ్రీ (తిరుపతి), సీహెచ్.అంజుప్రియ, ఆర్.హసీని (గుంటూరు), ఎమ్.మోక్ష (కడప), కె.తాను శ్రీ (అనంతపురం)లు ఎంపికయ్యారు.

# టి బి వ్యాధిగ్రస్తులు 40 మందికి పౌష్టికాహారం కిట్స్ అందజేత

● టి బి రోగులు వైద్యుల సూచనలు మేరకు తప్పనిసరి గా మందులు వాడాలి ● టి బి వ్యాధి వ్యాప్తి చెందకుండా వైద్యుల సలహాలు సూచనలు పాటించాలి ● ఎన్టీఆర్ జిల్లా డి సీ హెచ్ ఎస్ డాక్టర్ మాధవి పిలుపు





**విజయవాడ పశ్చిమ జూన్ 26 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని కొత్తపేట లో ఉన్న షేక్ రాజా సాహెబ్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో గురువారం టి బి రోగులకు పౌష్టికాహారం కిట్స్ పంపిణీ చేశారు.ప్రధానమంత్రి టీబి ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా జరిగిన ఈ కార్యక్రమంలో నెలల పసి కూనలు, గర్భిణీ స్త్రీలు, వృద్ధులు మధ్య వయస్కులు ఇలా అన్నిరకాల వారికి ఈ పౌష్టికాహారం కిట్స్ అందించారు. షేక్ రాజా సాహెబ్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నందు జరిగినఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎన్టీఆర్ జిల్లా డీసీహెచ్ఎస్ డాక్టర్ ఓ . మాధవి, సూపరిండెంట్ డాక్టర్ శివప్రసాద్ ,వైద్యులు మరియు కొత్తపేట టీబీ యూనిట్ సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా డి సి హెచ్ ఎస్ డాక్టర్ మాధవి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రధాన మంత్రి టి బి ముక్తి అభయాన్ భారత్ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న తీరును వివరించారు. ప్రధాన మంత్రి ,కేంద్ర ప్రభుత్వం లక్ష్యం నెరవేరాలంటే రోగులు రోగ నియంత్రణ చర్యలు విషయంలో ఎంతో అవగాహన కలిగిన ఉండాలని పిలుపునిచ్చారు. వైద్యులు సూచించిన ప్రకారం మందులు వాడాలి... అలాగే వ్యాధి మరొకరికి వ్యాప్తి చెందకుండా తగినంత జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

# తిరుమల శ్రీవారిని కుటుంబ సభ్యులతో దర్శించుకున్న పశ్చిమ ఎమ్మెల్యే సుజనా చౌదరి

**విజయవాడ పశ్చిమ జూన్ 26 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు యలమంచిలి సత్యనారాయణ (సుజనా చౌదరి )కుటుంబ సభ్యులతో కలిసి గురువారం తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. సుజనా చౌదరి తన సతీమణి పద్మజ , కుమారుడు శ్రీ కార్తీక్ కూతురు చాందిని, అల్లుడు వర్ధన్ కుటుంబ సభ్యులతో కలిసి తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు.వారికి తితిదే చైర్మన్ బి ఆర్ నాయుడు స్వాగతం పలికారు. దర్శనం అనంతరం పండితులు ఆశీర్వచనం చేసి స్వామి వారి తీర్థ ప్రసాదాలను శేష వస్త్రాన్ని ఎమ్మెల్యే సుజనా కు అందజేశారు. అందరూ బాగుండాలి అందులో మేముండాలిసుజనా చౌదరి రాష్ట్ర ప్రజలందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని అందరూ బాగుండాలని అందరితో పాటు తమ కుటుంబం ఉండాలని స్వామివారిని కోరుకున్నట్లు ఎమ్మెల్యే సుజనా చౌదరి తెలిపారు. మే నెలలో ప్రమాదవశాత్తు గాయపడగా కుడి భుజానికి శస్త్ర చికిత్స జరిగిందని స్వామివారి ఆశీస్సులతో కోలు కున్నానన్నారు. ప్రజా సేవలో నిమగ్నమైన తనకు శ్రీవారి ఆశీస్సులు మెండుగా ఉండాలని రాష్ట్ర ప్రజలందరితో పాటు తమ పశ్చిమ



నియోజకవర్గ ప్రజానీకం ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో ఉండాలని స్వామివారిని కోరుకున్నట్లు తెలిపారు. తిరుమలలో ఏర్పాట్లు బాగున్నాయి సుజనా చౌదరి తిరుమలలో ఏర్పాట్లు బాగున్నాయని ఎమ్మెల్యే సుజనా చౌదరి అన్నారు ముఖ్యంగా లడ్డు, అన్న ప్రసాదం నాణ్యత పెరిగిందన్నారు.భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు టీటీడీ కృషి చేస్తోందని సుజనా తెలిపారు.

# వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రెడ్డిగూడెం గ్రామ కమిటీ ఎన్నిక

## అధ్యక్షుడిగా పైడిమర్ల శ్రీనివాసరెడ్డి,

**రెడ్డిగూడెం జూన్ 26 :(వార్తా ప్రభ ప్రతినిధి)):**రెడ్డిగూడెం మండలం రెడ్డిగూడెం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ ఎన్నికలను ఆ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీ కుప్పిరెడ్డి వెంకటరెడ్డి ఆధ్వర్యంలో నూతన గ్రామ కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అభిమానులు, కార్యకర్తలు, సానుభూతి పరులు హర్షధ్వానాలతో ఏకాభిప్రాయంగా పైడిమర్ల శ్రీనివాసరెడ్డి ని ఎన్నుకోవడం, నూతనంగా మండల అధ్యక్షులుగా శ్రీ కుప్పిరెడ్డి వెంకటరెడ్డి నియామకం కావడంతో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వర్యులు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి , మైలవరం నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ మంత్రి వర్యులు శ్రీ జోగి రమేష్ ఆదేశాల మేరకు గ్రామాల్లో పార్టీని బలోపేతం చేసేందుకు కార్యాచరణ ప్రారంభించారు. దానిలో బాగంగా గురువారం నాడు సాయంత్రం రెడ్డిగూడెం హెడ్ క్వార్టర్ లో పైడమర్ల నర్సారెడ్డి(లేటు) ఇంటిదగ్గర నూతనంగా గ్రామ కమిటీ ఎన్నిక జరిగింది.రెడ్డిగూడెం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడుగా పైడిమర్ల శ్రీనివాసరెడ్డి , ఉపాధ్యక్షుడు మాతంగి కుమారస్వామి , సెక్రటరీ బత్తుల వీరబాబు , జనరల్ సెక్రటరీ శనగల గోపిరెడ్డి , కోశాధికారి గేదె కొండారెడ్డి లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో రెడ్డిగూడెం మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రెడ్డిగూడెం మండల వైస్ ఎంపీపీ ఎన్టీఆర్ జిల్లా కార్య నిర్వహణ కార్యదర్శి చాట్ల రాబర్ట్ , రెడ్డిగూడెం ఎంపీటీసీ జిల్లా నాయకులు కుప్పిరెడ్డి వరప్రసాద్ రెడ్డి ,



గుడిసె జమలా రెడ్డి, మైలవరం నియోజకవర్గ రైతు విభాగం అధ్యక్షులు ఉయ్యూరు సత్యనారాయణ రెడ్డి, రెడ్డిగూడెం మండల మహిళా అధ్యక్షురాలు చింతరాల లూర్దు మాత , రెడ్డిగూడెం పిఎసిఎస్ మాజీ అధ్యక్షులు గుడిసె ప్రభాకర్ రెడ్డి , రెడ్డిగూడెం మండల యువజన నాయకులు గుంటక వంశీకృష్ణారెడ్డి, రంగాపురం గ్రామ కమిటీ అధ్యక్షులు బొల్లారెడ్డి చెన్నా రెడ్డి , యూత్ నాయకులు గుంటక కులదీప్ రెడ్డి , వార్డు మెంబర్లు వాలంటీర్లు కార్యకర్తలు, అభిమానులు , తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థులలో మత్తు పదార్థాలపై అవగాహన సదస్సు



**మచిలీపట్నం జూన్ 26 :(వార్తా ప్రభ ప్రతినిధి)**అంతర్జాతీయ మత్తుపదార్థాల నివారణ దినోత్సవం సందర్భంగా అవగాహన సదస్సును నిర్వహించిన గిలకలదిండి మెరైన్ పోలీసులు. గురువారం అంతర్జాతీయ మత్తు పదార్థాల నివారణా దినోత్సవం పురస్కరించుకొని, గిలకలదిండి మెరైన్ సి.ఐ కే వంశీకృష్ణ గిలకలదిండి బందరుకోట మున్సిపల్ హై స్కూల్స్ నందు విద్యార్థులతో మత్తు పదార్థాలు సేవించడం వల్ల వచ్చే అనర్థాలు గురించి వివరించినారు. గంజాయి మత్తులో అసాంఘిక శక్తులు గూర్చి, మహిళలపై పాల్పడుతున్న హింసలు, గంజాయి మత్తు పదార్థాల అక్రమ రవాణాల గూర్చి, గంజాయి, డ్రగ్స్ అలవాటు బారి నుండి, స్నేహితులను కుటుంబ సభ్యులను కాలేజీ యువతను రక్షించే దిశలోనూ, డ్రగ్స్ రక్కసిని అంతమొందించే దిశలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. అదేవిధంగా మత్తు పదార్థాల చట్టాలు, వాటి శిక్షలు గూర్చి వివరిస్తూ యువత భావి భారత పౌరులుగా ఉన్నతంగా ఎదగాలని, వ్యక్తిత్వంగా దృఢంగా ఉండాలని, మంచిగా జీవించి మంచి సమాజాన్ని నిర్మించాలని, మీరూ... మీ స్నేహితులకు, మీ కుటుంబ సభ్యులకు, అవగాహన కల్పించాలని, ఎవరైనా మత్తు పదార్థాలకు అలవాటు పడినా, అక్రమ రవాణా చేసినా, టోల్ ఫ్రీ నెంబర్ 1972 కు కాల్ చేయాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడునని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గిలకలదిండి మెరైన్ పోలీస్ స్టేషన్ ఎస్సై లు జి ఎస్ చంద్రబోస్, పి మురళీకృష్ణ, స్టేషన్ వాటర్. మద్దయ్య, స్కూల్స్ యొక్క ప్రధానోపాధ్యాయులు, అధ్యాపకులు మెరైన్ పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు..

# తొలిరోజే బెజవాడ కనకదుర్గమ్మ కి చిట్టినగర్ నగరాల శ్రీ మహాలక్ష్మీ ఆలయం ఆషాఢ సారె సమర్పణ





**విజయవాడ పశ్చిమ జూన్ 26 :(వార్తా ప్రభ ప్రతినిధి)** చిట్టినగర్ లో వేచేసి ఉన్న శ్రీ నగరాల సీతారామస్వామి, మహాలక్ష్మి అమ్మవార్ల దేవస్థానంలో కమిటీ ఆధ్వర్యంలో ఆషాడ మాసం సందర్భంగా కనకదుర్గ అమ్మవారి కి గురువారం తొలి రోజు ఆషాఢ మాసం సారె సమర్పించారు. ,తొలిసారి శ్రీ మహాలక్ష్మి అమ్మవారి దేవస్థానం నుండి కమిటీ ఆధ్వర్యంలో 200 మంది మహిళలతో, మేళ తాళాలతో ,కోలాటకాలతో ఘనంగా అమ్మవారిసారిని దుర్గ గుడికి తీసుకెళ్లడం జరిగింది. అమ్మవారికి ఆషాడం సారి మొట్టమొదటిగా అందించడం తమ అదృష్టమని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విజయవాడ నగర్ మేయర్ శ్రీమతి రాయన భాగ్యలక్ష్మి ని ఆహ్వానించి ,ఆమె చేతుల మీదగా అమ్మవారికి పట్టు వస్త్రములు సారి సమర్పించారు. ఈ కార్యక్రమాన్ని కమిటీ కార్యదర్శి మరుపిల్ల హనుమంతరావు ,కోశాధికారి పిల్లా శ్రీనివాసరావు , ఉపాధ్యక్షులు మరుపిల్ల సత్యనారాయణ ,కార్యవర్గ సభ్యులు కామందుల నరసింహా రావు, పిల్లా విజయ్ కుమార్, తమ్మిన సూర్యకుమారి పనుకు రమా మరియు దేవస్థానం సిబ్బంది పోతిని శ్రీనివాసరావు ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.

## మత్తు పదార్థాలు యువత మనుగడకు ప్రమాదం-డాక్టర్ సమరం



**ఇబ్రహీంపట్నం, జూన్ 26(వార్తా ప్రభ ప్రతినిధి):** మత్తు పదార్థాలతో యువత మనుగడకు ప్రమాదం పొంచి ఉందని తెలిపారు ప్రముఖ వైద్యులు డాక్టర్ సమరం. స్థానిక నిమ్రా ఫార్మసి కళాశాలలో గురువారం ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మారకద్రవ్య వ్యతిరేకత దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ సమరం హాజరై ప్రసంగించారు. ఆయన మాట్లాడుతూ మత్తు పదార్థాలు మనిషి శరీరంలో ప్రవేశించిన తర్వాత ఎన్నో మార్పులు జరుగుతాయని, మనుషుల్లో శారీరక మానసిక ఎదుగుదల తగ్గిపోతుందని అన్నారు. ముఖ్యంగా యువతకు మత్తు పదార్థాలతో మెదడు పై తీవ్ర ప్రభావం చూపుతుందని, చదువు పైన శ్రద్ధ చూపలేరని, భవిష్యత్తు నాశనం అవుతుందని తెలిపారు. యుక్త వయసులోనే మనిషి నిగ్రహం కలిగి ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ జనార్ధన్, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ మోహన్ కృష్ణ, అధ్యాపకులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

**ఎన్డీఏ కార్యాలయంలో ఎల్.ఓ.సీ లను అందజేసిన**

## ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్



**విజయవాడ పశ్చిమ జూన్ 26 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఎమ్మెల్యే సుజనా చౌదరి సౌజన్యంతో మంజూరైన ఎల్.ఓ.సి (లెటర్ ఆఫ్ క్రెడిట్) పత్రాలను గురువారం భవానిపురం ఎన్డీఏ కార్యాలయంలో కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ కూటమి నేతలతో కలిసి బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. 44 వ డివిజన్ కు చెందిన సాయిరాం ప్రాంతానికి చెందిన ధర్మాల శంకర్ (48) ఊపిరితిత్తుల వ్యాధితో బాధపడుతూ ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. అతనికి మరింత మెరుగైన వైద్యం అందించాలని వైద్యులు తెలుపగా ఎన్డీఏ కార్యాలయంలో వైద్యం కోసం దరఖాస్తు చేసుకున్నారు. వారికి రూ 3లక్షల 65 వేల విలువైన ఎల్.ఓ.సీ ను ప్రత్తిపాటి శ్రీధర్ కూటమినేతలతో కలిసి బాధితుడి కుటుంబ సభ్యులకు అందజేశారు.అదేవిధంగా 48 వ డివిజన్ చిట్టినగర్ కు చెందిన కోసూరి తరుణ్ (19) ఈ.ఎన్.టి సమస్యతో బాధపడుతూ మెరుగైన వైద్యం సాయం కోసం దరఖాస్తు చేసుకోగా రూ 3లక్షల 10 వేల ఎల్ ఓ సీ ను బాధితుడు తండ్రి కోసూరి శ్రీనివాసరావుకు అందించారు త్వరితగతిన ఎల్.ఓ.సి మంజూరు చేసిన ఎమ్మెల్యే సుజనా చౌదరికి బాధితుల కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నేతలు యేదుపాటి రామయ్య, పచ్చిపులుసు శివ ప్రసాద్, గన్నవరపు శ్రీనివాసరావు, మంగళపురి మహేష్,సుజనా మిత్ర కోఆర్డినేటర్లు దొడ్ల రాజా, కొల్లి దుర్గారావు, సప్పా శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్,ఇంజనీరింగ్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని వినతి



**విజయవాడ పశ్చిమ జూన్ 26 :(వార్తా ప్రభ ప్రతినిధి)** రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మున్సిపల్, ఇంజనీరింగ్ కార్మికుల వేతనాలు పెంచాలని, కారుణ్య నియామకాలు చేపట్టాలని ప్రభుత్వ సంక్షేమ పథకాలు తమకు కూడా వర్తింపజేయాలని,పశ్చిమ ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ కు రాష్ట్ర మున్సిపల్ ఇంజనీరింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు బాబా ఫ్రక్రుద్దిన్ , విజయవాడ నగర ఉపాధ్యక్షులు వేముల జైపాల్ మున్సిపల్ ఇంజనీరింగ్ వర్కర్స్ తో కలిసి వినతి పత్రం అందజేశారు. తమ న్యాయపరమైన కోర్కెలను అమలు చేయాలని 51 రోజుల నుంచి సమ్మె చేస్తున్నామని వారు తెలిపారు. ముఖ్యంగా ఇంజనీరింగ్ విభాగం టెక్నికల్ టీం కు రూ 29 వేల 200 మరియు నాన్ టెక్నికల్ టీంరూ 24 వేల 500 నెలసరి వేతనం చెల్లించాలని , హెచ్ఆర్సీ పాలసీ అమలు చేయాలని పది సంవత్సరాల పైబడిన మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులను క్రమబద్ధీకరించాలని,కారుణ్య నియామకాలను చేపట్టాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని భవానిపురం ఎన్డీఏ కార్యాలయంలో కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ విషయాన్ని ఎమ్మెల్యే సుజనా చౌదరి దృష్టికి తీసుకెళ్తానని ప్రత్తిపాటి శ్రీధర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఇంజనీరింగ్ వర్కర్స్ , రాము, బుచ్చిబాబు, ఆదినారాయణ, ప్రసాద్, వలి తదితరులు పాల్గొన్నారు.

## విద్యా శాఖలో ప్రమోషన్ ఛానెల్ ఏర్పాటు కోసం గ్రామ వార్డు సచివాలయ డైరెక్టర్ ను కలిసిన వార్డు ఎడ్యుకేషన్ డేటా ప్రాసెసింగ్ సెక్రెటరీలు



**విజయవాడ,జూన్ 26, (వార్తా ప్రభ ప్రతినిధి):** రాష్ట్రంలోని వార్డు ఎడ్యుకేషన్ మరియు డేటా ప్రాసెసింగ్ సెక్రెటరీలు, తమకు విద్య అనుబంధ శాఖలలో పద్దోన్నతికి అవకాశం కల్పించాలనే దృష్టితో, గ్రామ వార్డు సచివాలయ డైరెక్టర్ ని కలిసి వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గ్రామ వార్డు సచివాలయ వ్యవస్థలో కంప్యూటర్ సైన్స్ గ్రాడ్యుయేషన్‌ను కనీస అర్హతగా తీసుకుని నియమించబడ్డ ఏకైక కేటగిరీగా వార్డు ఎడ్యుకేషన్ %డ% డేటా ప్రాసెసింగ్ సెక్రెటరీలు ఉన్నామని గుర్తు చేశారు. విద్య అనుబంధ శాఖల అంశాలు ఉన్న పరీక్ష ద్వారా ఎంపిక ప్రక్రియలో ఉత్తీర్ణులై నియమితులైన తమను, విద్యా వ్యవస్థలో విలీనం చేసి, కంప్యూటర్ ఇన్స్ట్రక్టర్, కంప్యూటర్ బోధకులు లేదా కంప్యూటర్ సైన్స్ నైపుణ్యాలు అవసరమైన ఇతర శాఖలలో పదోన్నతులు కల్పించాలని కోరారు.ప్రస్తుతం విద్యా వ్యవస్థలో కంప్యూటర్ సైన్స్ నైపుణ్యాలు కలిగిన నిపుణుల కొరత ఉందని పేర్కొంటూ, ఆ లోటును తీర్చడంలో వార్డు ఎడ్యుకేషన్%డ% డేటా ప్రాసెసింగ్ సెక్రటరీలను వినియోగించవచ్చని వారు సూచించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి మన్నె రాజశేఖర్, విజయవాడ వార్డు ఎడ్యుకేషన్ సెక్రటరీలు మరియు ఇతర గ్రామ వార్డు సచివాలయ నాయకులు పాల్గొన్నారు.

# నూతన పోకడల న్యాయ సేవల శిబిరం విజయవంతం చేయండి

## సీనియర్ సివిల్ జడ్జి రామకృష్ణయ్య




**మచిలీపట్నం జూన్ 26 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఈనెల 28 వ తేదీన నగరంలోని జెడ్పి కన్వెన్షన్ హాలులో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ నిర్వహించే నూతన పోకడల న్యాయ సేవల శిబిరాన్ని అందరూ కలిసికట్టుగా విజయవంతం చేయాలని ఆ సంస్థ కార్యదర్శి సీనియర్ సివిల్ జడ్జి కెవి రామకృష్ణయ్య జిల్లా అధికారులకు సూచించారు. గురువారం ఉదయం నగరంలోని న్యాయస్థానాల సముదాయంలో గల న్యాయ సేవా సదన్ లో సీనియర్ సివిల్ జడ్జ్ నూతన పోకడల న్యాయ సేవలు శిబిరం ఏర్పాట్లపై వివిధ ప్రభుత్వ శాఖల అధికారులతో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ సివిల్ జడ్జి మాట్లాడుతూ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ఈనెల 28 వ తేదీ శనివారం ఉదయం 10 గంటలకు నగరంలోని జిల్లా పరిషత్ కన్వెన్షన్ హాలులో నూతన పోకడల న్యాయ సేవల శిబిరాన్ని నిర్వహిస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి తో సహా జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ పాల్గొంటారన్నారు. జాతీయ న్యాయ సేవాధికార సంస్థ సూచనల మేరకు ఈ శిబిరాన్ని నిర్వహిస్తున్నామన్నారు.ఈ శిబిరంలో న్యాయశాఖకు సంబంధించి రెండు పథకాలను విస్తృతంగా అవగాహన కల్పిస్తున్నామన్నారు. అందులో బాల బాలికలకు సంబంధించి అందించే న్యాయ సేవలు, గంజాయి మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా అందించే న్యాయ సేవలు పైన వివరించడం జరుగుతుందన్నారు. సమాజంలో రెండు ప్రధాన సమస్యలు ఉన్నాయని అందులో మొదటిది గంజాయి వాడకం కాగా రెండవది మానవ అక్రమ రవాణా అన్నారు. బాల్య వివాహాలు గానీ లేదా ఏ ఇతర ఏ సమస్య తీసుకున్న నేరాలు చేస్తున్న వారిని అడిగితే అందుకు మూల కారణం పేదరికం అంటున్నారన్నారు. అయితే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజల సంక్షేమం కోసం ఉపాధి హామీ పథకం, తల్లికి వందనం వంటి అనేక పథకాలు అమలు చేస్తున్నాయన్నారు. ఆ ప్రకారంగా లబ్ధి పొందుతున్న ఇంకా పేదరికం ఉందంటే అర్హులైన లబ్ధిదారులు పథకాలు పొందుతున్నారా లేదా తెలియక పొందలేకపోతున్నారా లేదా అసలు పథకాలు వారికి అందడం లేదా అనే ప్రశ్న తలెత్తుతూ ఉందన్నారు.ప్రభుత్వాలు తమవంతుగా ఏమేమి కార్యక్రమాలు పథకాలు అమలు చేస్తున్నాయో ప్రజలలోకి తీసుకెళ్లి సమస్యల పట్ల అవగాహన కలిగించాలన్నారు.అప్పుడే అర్హులైన వారు లబ్ధి పొంది ఆ సమస్య నుండి బయటపడతారన్నారు. ప్రభుత్వాలు అమలు చేస్తున్న వివిధ సంక్షేమ అభివృద్ధి పథకాలను న్యాయవ్యవస్థ ద్వారా ప్రజలకు తెలియజేస్తే వారిలో నమ్మకం కుదిరి వాటిని సద్వినియోగం చేసుకునే అవకాశం ఉందని భావించి న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ఇటువంటి ప్రత్యేక శిబిరాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు.ఇటువంటి శిబిరాన్ని ఇటీవలే మొవ్వ మండలంలో కూడా నిర్వహించామన్నారు.జిల్లా న్యాయ సేవాధికార సంస్థ పేద ప్రజలకు ఉచితంగా న్యాయసహాయాన్ని అందించడంతోపాటు ఉచితంగా న్యాయ సలహాలను ఇస్తుందన్నారు.ఈ శిబిరంలో ప్రజలందరూ విరివిగా పాల్గొని ప్రభుత్వ పథకాలను ఉచిత న్యాయ సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. జిల్లాలో ఇంటింటికి తిరిగి దివ్యాంగ బాల బాలికలను గుర్తిస్తున్నామని వారికి కావలసిన ఉపకరణాలను అందించేందుకు న్యాయవ్యవస్థ ద్వారా కృషి చేస్తున్నామన్నారు.శిబిరంలో వివిధ ప్రభుత్వ శాఖలు వారికి సంబంధించిన పథకాలను కార్యక్రమాలను ప్రజలకు వివరించే విధంగా ప్రదర్శనశాలలు ఏర్పాటుచేసి, అందులో ప్రభుత్వ పథకాల దరఖాస్తులు కరపత్రాలను అందుబాటులో ఉంచాలన్నారు. అలాగే వైద్య ఆరోగ్య శిబిరాన్ని, కార్యక్రమానికి ఎలాంటి అంతరాయము కలగకుండా నిరంతర విద్యుత్తు, ప్రజలకు కావలసిన మంచినీటి సౌకర్యం ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమం నోడల్ అధికారి డిఆర్డిఎ పిడి హరిహరనాథ్ మాట్లాడుతూ వివిధ పథకాల లబ్ధిదారుల జాబితాను సిద్ధం చేసి వారికి పంపిణీ చేయవలసిన బ్యాంకు చెక్కులను, మంజూరు పత్రాలను ముఖ్య అతిథుల ద్వారా అందజేసేందుకు ఏర్పాటు చేయాలన్నారు. కొందరు లబ్ధిదారులను ఎంపిక చేసి వారి అభిప్రాయాలను తెలియజేసే విధంగా సిద్ధంగా ఉంచాలన్నారు. విద్యార్థులు, కళాకారులచే సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయాలన్నారు.ఈ సమావేశంలో జిల్లా అగ్ని మాపక అధికారి ఏసురత్నం, బీసీ కార్పొరేషన్ ఇన్చార్జి ఈడి రాజేంద్ర బాబు, వృద్ధులు దివ్యాంగుల సంక్షేమ శాఖ ఏడి కామరాజు, వైద్యశాఖ డిఐఓ డాక్టర్ ప్రేమ్ నాథ్, డిటిడబ్ల్యుఓ ఏ విజయశాంతి, ఎస్సీ కార్పొరేషన్ ఈవో పిటి సెల్వి, ఆర్టీసీ డిఎం పెద్దిరాజు,మచిలీపట్నం మున్సిపల్ సహాయ కమిషనర్ గోపాల్ రావు, మైనార్టీ సంక్షేమ అధికారి రబ్బాని, ఉపవిద్యాధికారి శేఖర్ బాబు,కలెక్టరేట్ డిటి నాంచారమ్మ తదితర అధికారులు పాల్గొన్నారు.

## డిజి లక్ష్మీలకు సాంకేతికత పై ఆన్లైన్లో శిక్షణ



**విజయవాడ పశ్చిమ జూన్ 26 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ నగర పాలక సంస్థ సర్కిల్ -3 పరిధిలో డిజి లక్ష్మి క్రింద నమోదైన సభ్యులకు గురువారం నాడు పటమట సర్కిల్ -3 ఆఫీస్ నందు మెప్మా ఆద్వర్యం లో డిజి లక్ష్మి నిర్వహణపై ఆన్లైన్ ట్రైనింగ్ ఇచ్చారు.ఈ సందర్భంగా ప్రాజెక్ట్ ఆఫీసర్ (యు సి డి) పి. వెంకటనారాయణ మాట్లాడుతూ ఈ కార్యక్రమం లో వారి విధి విధానాలు, ప్రజలకు డి జి లక్ష్మి పై అవగాహన ఎలా కల్పించాలి, ఏవిధముగా డిజి లక్ష్మి కార్యక్రమాలు నిర్వహించాలని వంటి అంశాలపై ఆన్లైన్లో సభ్యులకు శిక్షణ నిర్వహించారని తెలిపారు. స్వయం సహాయక బృందాల సభ్యులకు ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ఇదొక మంచి అవకాశం అని, దీని ద్వారా వాళ్ళకి సాంకేతికత పై అవగాహన పెరగడమే కాకుండా ఆర్థిక అభివృద్ధి కూడా జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమానికి విజయవాడ నగర పాలక సంస్థ,యు.సి.డి.విభాగం, సి డి ఓ,టి ఈ లు మరియు సి ఓ,ఎస్ డబ్ల్యు, సి ఎల్ ఆర్ పి లు హాజరయ్యారు .

## అంగన్వాడి బడి పిల్లలకు కుర్చీలు పంపిణీ పరమేశ్వర చారిటబుల్ టెస్ట్ కందుల పరమేశ్వర రావు

**విజయవాడ పశ్చిమ జూన్ 26 :(వార్తా ప్రభ ప్రతినిధి)**కందుల పరమేశ్వరరావు చేతులు మీదుగా విజయవాడ కృష్ణ లంకలో అంగన్వాడీ కేంద్రంలోని పిల్లలకు కుర్చీలు, కేకులు, బిస్కెట్స్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు అయినా కందుల పరమేశ్వరావు మాట్లాడుతూ, అంగన్వాడీ కేంద్రాలద్వారా ప్రభుత్వము వారు పిల్లలకు పోషకాహారం అందించుట, ప్రాధమిక విద్యా పరిజ్ఞానం కల్పించుట, గర్భిణీ స్త్రీలకు పోషకాహారం అందించుట వంటి, ఎన్నో అమూల్య మైన సేవలను ప్రజలకు అందిస్తున్నారు. ఐతే, ప్రభుత్వం వారే కాకుండా ప్రజలు, స్వచ్ఛంద సేవా సంస్థసలు కూడా స్థానిక అంగన్వాడీ కేంద్రాలలో అక్కడి స్థానిక పరిస్థితులను బట్టి కొన్ని సేవాకార్యక్రమాలు చేయాలనీ పిలుపునిచ్చారు, విజయవాడ, కృష్ణ లంక అంగన్వాడీ కేంద్రం టీచర్ వరలక్ష్మి ని సంప్రదించగా,వారి కేంద్రంలో అన్ని సౌకర్యాలు ఉన్నాయని, తెలిపారు. ఐతే అదనంగా మీరేమన్నా ఇవ్వాలంటే పిల్లలకి కుర్చీలు ఇవ్వమని అన్నారు, ఆమె సూచన మేరకు పిల్లలకు కుర్చీలు, బిస్కెట్స్, కేక్స్ పంపిణీ చేశామని పరమేశ్వరా చారిటబుల్ ట్రస్ట్ కోశాధికారి మార్తడు శిరీష తెలిపారు. ఈ కార్యక్రానికి ఆర్థిక సాయం చేసిన దాతలు కందుల నాగేశ్వమ్మ , అట్లూరి శ్రీదేవి , చిర్ర రామక్రిష్ణ , కుక్కమల్ల ప్రసంగి, వేమూరి నాగేంద్ర, సిరా రమేష్ కుమార్ వున్నారు. కాగాఈ కార్యక్రమంలో దేగల. రామారావు (డిటీ ఓ, జె ఎం ఐ టీ ఐ, మంగళగిరి ) వసుధ దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.



## లయన్స్ క్లబ్ ఆఫ్ విజయవాడ స్మైల్స్ నూతన అధ్యక్షలుగా వై బాబూరావు పదవే బాధ్యత స్వీకారం



**విజయవాడ పశ్చిమ జూన్ 26 :(వార్తా ప్రభ ప్రతినిధి)**లయన్స్ క్లబ్ ఆఫ్ విజయవాడ స్మైల్స్ 2025- 2026 లైన్ స్టిక్ ఇయర్ కి క్లబ్బు అధ్యక్ష కార్యదర్శులు కోశాధికారులు వై బాబురావు, గారు నందం దుర్గా ప్రసాద్ , పోతిన పవన్ లు నూతన గా బాధ్యతలు నిర్వహించారు. గురువారం గౌతమ్ పబ్లిక్ స్కూల్ లో సీనియర్ మెంబర్ లైన్ ఎన్ వి రావు లైన్ సూర్యరావు, లైన్ బి ఎస్ కే పట్నాయక్, లైన్ ఏడుకొండలు, బాయిన శేఖర్ బాబు , తదితరులు వారి ముగ్గురిని ఘనంగా సన్మానించారు. రాబోయే కాలంలో స్మైల్ కొత్తపేట ప్రాంతంలో మంచి సేవా కార్యక్రమాలు చేసి క్లబ్ పేరుని నిలబెడతామని గత పది సంవత్సరాలుగా కంటిన్యూగా నిర్వహిస్తున్న కుటుంబక్షణ కేంద్రాన్ని మహిళలకు ఉపాధి కల్పించే విధంగా చేస్తున్నటువంటి క్లబ్బు ఇంకా మంచి సేవా కార్యక్రమాలు చేసి క్లబ్బుని ఉన్నత శిఖరాలకు తీసుకెళ్తామని అధ్యక్ష కార్యదర్శులు కోశాధికారి తెలియజేశారు.

## తల్లిదండ్రుల జ్ఞాపకార్థం అన్నా క్యాంటీన్ నందు అన్న సంతర్పణ ఏర్పాటుచేసిన కుమారులు.



**వత్సవాయి జూన్ 26 (వార్తప్రభ)** మండలం మంగొల్లు గ్రామానికి చెందిన పథకముడి నాగేశ్వరరావు, జగన్మోహన్రావు, రంగారావులు వారి యొక్క తల్లిదండ్రులు స్వర్గీయ మంగమ్మ వెంకట్రామయ్య జ్ఞాపకార్థం జగ్గయ్యపేట పట్టణంలోని అన్న క్యాంటీన్ కు ఒక రోజు 10 వేల రూపాయలు తో అన్నదానం ఏర్పాటు చేయించారు. ఈ అన్నదానాన్ని శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య మంగొల్లు నాయకులతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రభుత్వం వచ్చినంతనే అన్నా క్యాంటీన్లు ఏర్పాటు చేస్తానని ఇచ్చిన మాట ప్రకారం ప్రారంభించడం జరిగిందని అదేవిధంగా మండల కేంద్రంలో కూడా అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి ఆలోచనలు చేస్తున్నారని త్వరలో అవి కార్యరూపం దాలుస్తాయని అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు మన్నె నారాయణరావు, బొల్లం పురుషోత్తం, కాకనబోయిన పాండు, బొల్లం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## డ్రగ్స్ నిర్మూల అవగాహన ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య మరియు కేడీసీసీ బ్యాంకు చైర్మన్ నెట్టెం రఘురామ్




**జగ్గయ్యపేట జూన్ 26 (వార్తప్రభ)** అంతర్జాతీయ యాంటీ డ్రగ్స్ డే సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఎన్టీఆర్ జిల్లా పోలీసు శాఖ వారి ఆధ్వర్యంలో జగ్గయ్యపేట పట్టణంలో నిర్వహించిన డ్రగ్స్ అవగాహన కార్యక్రమంలో శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య, కేడీసీసీ బ్యాంకు చైర్మన్ నెట్టెం రఘురామ్ , డి.ఎస్.పి ఏజీబి తిలక్, రూరల్ డిసిపి మహేశ్వర రాజు, మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర , నియోజకవర్గ సమన్వయ కమిటీ సభ్యులు శ్రీరాం ధనుంజయ్ (చిన్నబాబు) మరియు పోలీసు అధికారులు పాల్గొని చిల్లకల్లు రోడ్డులో గల చత్రపతి శివాజీ విగ్రహం వద్ద నుండి ఎన్టీఆర్ సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) మాట్లాడుతూ. యువత భవిష్యత్తు కోసం మనందరం కలిసికట్టుగా పని చేయాలి. డ్రగ్స్ లాంటి వ్యసనాలు యువతను మానసికంగా, శారీరకంగా నాశనం చేస్తున్నాయి.ఒకసారి ఈ మాదక ద్రవ్యాలకు బానిసైతే, జీవితమే చీకట్లోకి వెళ్ళిపోతుంది.అందుకే ప్రతి ఒక్కరూ డ్రగ్స్ కి చెక్ పెట్టే విధంగా ముందడుగు వేయాలి. కుటుంబాలు, పాఠశాలలు, కళాశాలలు, పోలీస్ శాఖ, ఆరోగ్య శాఖ అందరూ కలిసి నిరంతరం అవగాహన కల్పించాలి.ప్రభుత్వం కఠిన చట్టాలు తీసుకువచ్చింది. కానీ చట్టాల కంటే ముందుగా మన సంస్కారం, మన బాధ్యత కలిసివచ్చినప్పుడు మాత్రమే ఈ ప్రమాదాన్ని నిర్మూలించగలము.యువత ఆత్మవిశ్వాసంతో, సరైన మార్గంలో ఎదగాలని, దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆకాంక్షిస్తున్నాను.డ్రగ్స్ ఎల్లప్పుడూ 'నో' అని చెప్పండి, ఆరోగ్యకరమైన జీవితం వైపు ముందడుగు వేయండి.ఇలాంటి కార్యక్రమాలు మరింత నిర్వహించి, సమాజాన్ని మేల్కొలిపేలా చేయాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ డి టీవీ కృష్ణారావు, సీఐ పి వెంకటేశ్వర్లు, జగ్గయ్యపేట ఎస్సై రాజు, వత్సవాయి ఎస్సై ఉమామహేశ్వరరావు, పెనుగంచిప్రోలు ఎస్సై అర్జున్, చిల్లకల్లు ఎస్సై సూర్య శ్రీనివాస్ మరియు మున్సిపల్ కౌన్సిలర్స్ కన్నెబోయిన రామలక్ష్మి, గొట్టే నాగరాజు, నకిరకంటి వెంకట్, ఇర్రి నరసింహారావు, పేరం సైదేశ్వర రావు మరియు నాయకులు షేక్ ఖాసిం, షేక్ గౌస్ భాష, గడ్డం హుస్సేన్, మల్లెల కొండయ్య, కర్ల జోజి, యమర్తి బోస్ యాదవ్, దువ్వల రామకృష్ణ, మన్నె నారాయణ, రావూరి విశ్వనాథం, ముత్తినేని అశోక్, బొబ్బిళ్ళపాటి ప్రసాద్ మరియు ఎన్ సి సి ఎన్ ఎస్ ఎస్ స్కూల్స్, కాలేజీల విద్యార్థినీ విద్యార్థులు, మున్సిపల్ సిబ్బంది, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నట్టుల నివారణ మరియు పశు వుల దాన పంపిణీ ప్రారంభం



**ఇబ్రహీంపట్నం, జూన్ 26(వార్తా ప్రభ ప్రతినిధి)** కొండపల్లి మున్సిపాలిటీ పరిధిలోని పశువైద్యశాల లో గొర్రెలు మేకలకు నట్టుల నివారణ గురువారం మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సి పాలిటీ వైస్ చైర్మన్ చుట్టుకుదురు శ్రీనివాసరావు, జిల్లా మైనార్టీ ఉపాధ్యక్షులు మొహమ్మద్ అఫ్సర్ నందిగామ పశుసంవర్ధక శాఖ డిప్యూటీ డైరెక్టర్ టి శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా హాజరై పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జీవాలకు సంవత్సరంలో రెండుసార్లు నట్టుల మందులు ప్రభుత్వం వారు ఉచితంగా సరఫరా చేస్తున్నారని తెలిపారు. గురువారం నుండి జూలై 10 వరకు ఈ మందులు అందుబాటులో ఉంటాయని తెలిపారు.వీటి వలన జీవాలు బలంగా ఆరోగ్యంగా పెరుగుతాయని, ఈ అవకాశాన్ని అందరూ రైతులు సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కొండపల్లి పశువైద్యాధికారి డాక్టర్ స్వాతి అయ్యప్ప తెలిపారు. రైతుల కోసం పశువుల దాన 50% సబ్సిడీ మీద జనరల్ కేటగిరీలో అందజేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి డైరెక్టర్ బసవ ఉమామహేశ్వరరావు, కొరటా శ్రీనివాసరాజు, కుమ్మరి శ్రీనివాసరావు, ఎండ్లోరి గోపి,గంప శ్రీనివాసరావు మరియు అధికారులు రైతులు పాల్గొన్నారు.

## ఏపీ లా సెట్ లో శ్రీ సిద్ధార్ధ జూనియర్ కళాశాల విద్యార్థికి రాష్ట్ర 87వ ర్యాంకు.





**నూజివీడు:జూన్ 26 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఏపీ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన లా సెట్ లో నూజివీడు శ్రీ సిద్ధార్థ జూనియర్ కళాశాలలో ఇంటర్ చదివిన పూర్వ విద్యార్థి వలివేటి జస్వంత్ కు రాష్ట్ర 87వ ర్యాంకు రాగా, వాకా రాహుల్ కు 134 వ ర్యాంకు వచ్చింది. ఇరువురు విద్యార్థులను కళాశాల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి రవిబాబు, ప్రిన్సిపల్ జి శ్రీమన్నారాయణ , డీన్ కె. సురేష్ బాబు మరియు ఇతర అధ్యాపకులు అభినందించారు. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి రవిబాబు మాట్లాడుతూ నూజివీడు ప్రాంతంలో విద్యార్థులు విద్యతో పాటుగా క్రీడల్లో రాణిస్తూ నూజివీడుకు మంచి పేరు తీసుకువస్తున్నారన్నారు. పూర్వ విద్యార్థులను ప్రేరణగా తీసుకుని ప్రస్తుత విద్యార్థులు చక్కగా చదువుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా విద్యార్థులను సత్కరించారు.

## కార్మికుల సంక్షేమానికి కృషి

### మున్సిపల్ చైర్మన్ చెన్నుబోయిన చిట్టిబాబు



**ఇబ్రహీంపట్నం, జూన్ 26(వార్తా ప్రభ ప్రతినిధి):**మున్సిపల్ కార్మికులకు అండగా ఉంటామని,వారి సంక్షేమం కోసం కృషి చేస్తామని చెప్పారు కొండపల్లి మున్సిపల్ చైర్మన్ చెన్నుబోయిన చిట్టిబాబు. నూతన కమిటీ ఏర్పడిన సందర్భంగా ప్రథమ మున్సిపల్ చైర్మన్ చిట్టిబాబు, వైస్ చైర్మన్ చుట్టకుదురు శ్రీను లకు మున్సిపల్ వర్కర్స్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ చిట్టిబాబు మాట్లాడుతూ కార్మికులకు అండగా ఉంటామని,వారి సంక్షేమం కోసం కృషి చేస్తామని, మున్సిపల్ కార్మికులు తమ కుటుంబ సభ్యులు అని తెలిపారు.సిఐటియు ఇబ్రహీంపట్నం మండల కార్యదర్శి యం మహేష్ మాట్లాడుతూ మున్సిపల్ వర్కర్స్ సమస్యలు పరిష్కరించాలని యూనిఫాం,రైన్ కోట్స్ , అప్రాన్స్ , 60 సంవత్సరాల నిండి రిటైర్మెంట్ అయిన వర్కర్స్ కీ రిటైర్మెంట్ బెనిఫిట్స్ , చనిపోయిన వారి స్థానం లో మరియు రిటైర్మెంట్ అయిన వారి స్థానంలో వారి పిల్లలకి ఉద్యోగ అవకాశం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొండపల్లి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ సిఐటియు నాయకులు,మేస్త్రి వాసు, శ్రీను, మధు, వర్కర్స్ యూనియన్ నాయకులు బి దేవుళ్ళు, బి రమణ, వేముల నాగేశ్వరరావు, రత్నరావు, కృష్ణ, నవీన్, ప్రసాద్, సూరి బాబు, నరసింహారావు , సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## చిట్టి బాబుకు బొమ్మసాని శుభాకాంక్షలు



**ఇబ్రహీంపట్నం, జూన్ 26(వార్తా ప్రభ ప్రతినిధి)**తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి బొమ్మసాని సుబ్బారావు ను కొండపల్లి మున్సిపాలిటీ చైర్మన్ చెన్నుబోయిన చిట్టి బాబు గురువారం నాడు ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. శాలువా కప్పి, పుష్పగుచ్చంతో సుబ్బారావుని సన్మానించారు చిట్టిబాబు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన చైర్మన్ చెన్నుబోయిన చిట్టిబాబు కు శుభాకాంక్షలు తెలిపారు బొమ్మసాని సుబ్బారావు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిపక్షంలో అధికార వాటిని ఎదుర్కొని, నేటి విజయానికి ఆనాడే కొండపల్లి మున్సిపాలిటీ విజయంతో నాంది పలికామని తెలిపారు. తెలుగుదేశం పార్టీ ప్రతి కార్యకర్తకు అండగా నిలుస్తుందని, చిట్టిబాబు కొండపల్లి మున్సిపాలిటీ చైర్మన్ అవ్వటం సంతోషకరమని అన్నారు.

## గొర్రెలు - మేకలకు నట్టల నివారణ మందులు పంపిణీ

### కార్యక్రమంలో పాల్గొన్న వైస్ ఎంపీపీ చాట్ల రాబర్ట్



**రెడ్డిగూడెం జూన్ 26 :(వార్తా ప్రభ ప్రతినిధి):**రెడ్డిగూడెం మండల కేంద్రంలో పశుసంవర్ధకశాఖ వారు చేపట్టిన నట్టల నివారణ మందులు పంపిణీ కార్యక్రమం లో వైస్ ఎంపీపీ చాట్ల రాబర్ట్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మేకలు - గొర్రెలలో వచ్చే నట్టల నివారణకు పశుసంవర్ధకశాఖ వైద్య బృందం ఇచ్చే సలహాలు, సూచినలు పాటిస్తూ తమ పశువులను ఆరోగ్యంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా నట్టల నివారణ మందులను మేకలకు, గొర్రెలకు వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పశువుల డాక్టర్ తులసి, కాంపౌండర్ రాజారావు... తదితరులు పాల్గొన్నారు

## సమరసత సేవా ఫౌండేషన్ (ఎస్ ఎస్ ఎఫ్) ఆధ్వర్యంలో ఆషాడ మాసం ప్రత్యేక కార్యక్రమాలు




**చెరుకుపల్లి మండలం జూన్ 26 :(వార్తా ప్రభ ప్రతినిధి)** గూడవల్లి గౌడ పాలెం రామాలయంలో గురువారం ఉదయం ధార్మిక సమితి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా దేవాలయ ప్రముఖ్ పొన్నపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ పవిత్ర ఆషాడమాశాన్ని పురస్కరించుకొని సమరసత సేవా ఫౌండేషన్(ఎస్ ఎస్ ఎఫ్) ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆషాడమాసం విశిష్టమైనదని ఈ మాసం తో చాతుర్మాస దీక్ష ప్రారంభమవుతుందని ఈ మాసంలో వ్యాస పౌర్ణమి(గురు పౌర్ణమి) కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు అదేవిధంగా ప్రతి ఆడపడుచు గోరింటాకు పెట్టుకునే విధంగా ప్రోత్సహిస్తూ గ్రామ దేవతలకు పసుపు కుంకాలు సారె సమర్పణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పడమట వెంకటేశ్వరరావు జంజనం హేమ శంకరరావు చింతల మురళీకృష్ణ రాయన నాగబాబు, కేసన నాంచారయ్య మిద్దె ధనలక్ష్మి, కేసన్న పుణ్యవతి తదితరులు పాల్గొన్నారు.

# మాదకద్రవ్య రహిత సమాజం కోసం నవజీవన్ బాల భవన్ ఆధ్వర్యంలో విద్యార్థులు భారీ ర్యాలీ

## మాదకద్రవ్యాలకు బానిసలుగా మారొద్దు బంగారు భవిష్యత్తుని నాశనం చేసుకోవద్దు కొత్తపేట పోలీసు స్టేషన్ సి ఐ ఎస్ చిన కొండలరావు హితవు




**విజయవాడ పశ్చిమ జూన్ 26 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ వన్ టౌన్, లో నవజీవన్ బాల భవన్ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ జిల్లా ఈగల్ టీం మరియు కాకరపర్తి భావ నారాయణ (కే బీ ఎన్) కళాశాల ఎన్ సీ సీ యూనిట్ సౌజన్యంతో అంతర్జాతీయ మాధకద్రవ్యాల వ్యతిరేఖ దినోత్సవం పురస్కరించుకొని మాదక ద్రవ్యాల వినియోగం పై వ్యతిరేక ప్రచారంలో భాగంగా "డ్రగ్స్ కి వ్యతిరేఖ ర్యాలి " ని కే బి ఎన్ కళాశాల నుండి నెహ్రు బొమ్మ సర్కిల్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం మానవహారాన్ని కళాశాల విద్యార్థులతో మనవ హారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాల్గొన్న విజయవాడ టు టౌన్ పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎస్ చిన కొండలరావు మాట్లాడుతూ "మాదక ద్రవ్యాలకు బానిసలు కారాదు" అని యువత మరియు విద్యార్థులు మత్తు పదార్థాలకు అలవాటు పడి బంగారం లాంటి భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని తెలిపారు. మాదక ద్రవ్యాలను సేవించి చెడు మార్గంలో పయనించడం వలన తమ భవిష్యత్తుకు, తమ కుటుంబాలకు, సభ్య సమాజానికి తీవ్ర నష్టం జరుగుతుందని అన్నారు. మత్తు పధార్ధాలతో బ్రతుకు దుర్భరం చేసుకోవద్దు అని, మత్తుపదార్థాల వలన ఆరోగ్యం క్షీణించడంతో పాటు సామాజికంగా, ఆర్థికంగా నష్టపోయి కుటుంబ సత్సంబంధాలను కోల్పోతామని తెలిపారు. ముందుగానే సరి అయిన అవగాహన పెంచుకొని జీవితాలను చక్క దిద్దికోవాలని పిలుపునిచ్చారు. అనంతరం ఎన్టీఆర్ జిల్లా ఈగల్ టీం సర్కిల్ ఇన్స్పెక్టర్ టి ధనుంజయ్ నాయుడు మాట్లాడుతూ పూర్తి అవగాహనతో గంజాయి, ఇతర మాదక ద్రవ్యాల వినియోగాన్ని నివారించవచ్చని, ప్రతి వ్యక్తి డ్రగ్స్, గంజాయి, కొకైన్ లాంటివి మీ చుట్టుపక్కల వారు విక్రయించినా, వాడుతున్నట్లు తెలిసినా తక్షణమే పోలీస్ వారికీ లేదా 1972 కి సమాచారం అందిస్తే పూర్తి స్థాయిలో అరికడతామన్నారు,అనంతరం నవజీవన్ బాల భవన్ ప్రోగ్రాం మేనేజర్ గోళ్ళమూడి శేఖర్ బాబు మాట్లాడుతూ అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవ వారోత్సవాలలో భాగంగా భాగంగా ఈ నెల 19 నుండి 26 వ తారీకు వరకు విజయవాడ మరియు పరిసర ప్రాంతాలలో మాదక ద్రవ్యాల వినియోగం పై వ్యతిరేక ప్రచారంలో భాగంగా "డ్రగ్స్ కి వ్యతిరేఖ ర్యాలీ, మానవహారం ప్రతిజ్ఞా నిర్వహిస్తున్నామని, మాదక ద్రవ్యాలకు బానిసలుగా మారడంతో యుక్తవయసులోనే అనారోగ్యానికి గురౌతున్నారని, మత్తు పదార్థాలు ఎంతటి వారినైనా నాశనం చేస్తుందని, మాధకద్రవ్యాల వ్యతిరేఖ నినాదాలతో ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ అనంతరం మానవహారం గా ఏర్పడి మత్తు పదార్థాల నిర్ములనకు అంతః కరణ శుద్ధితో పాటుపడతామని విద్యార్థులతో ప్రతిజ్ఞ




చేయించారు, మాదక ద్రవ్యాలను అరికట్టేందుకు ప్రతిఒక్కరూ ముందుకు రావాలని మరియు విజయవాడ సిటీని డ్రగ్ ఫ్రీ సిటీగా ఉంచుటకు అందరూ సహకరించాలని కోరారు.అనంతరం కే బి ఎన్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి కృష్ణ వేణి మాట్లాడుతూ ప్రతిఒక్కరు మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని, విద్యార్థులు తమ లక్ష్యసాధన కొరకు కృషి చెయ్యాలని, క్రమశిక్షణతో మెలగాలని, మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా, ఎవరైనా సేవిస్తున్న, సమాచారాన్ని పోలీస్ వారికి మరియు 1972 నెంబర్ కి తెలియజేయాలి అని కోరారు ఈ కార్యక్రమములో నవజీవన్ బాల భవన్ అడ్మినిస్ట్రేటర్ ఫాదర్ మర్రెడ్డి, కే బీ ఎన్ కళాశాల సెక్రటరీ డాక్టర్ తూనుగుంట్ల శ్రీనివాసు, వైస్ ప్రిన్సిపాల్ %ఒ% ఈగల్ క్లబ్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎమ్ వెంకటేశ్వరావు, ఎన్ సీ సీ కన్వీనర్ డాక్టర్ కే రామకృష్ణ, వైస్ ప్రిన్సిపాల్ పి ఎల్ రమేష్, ఎన్ సీ సీ ప్రోగ్రాం ఆఫీసర్ డి పవన్, ఎమ్ శాంతి బాబు, పి గౌతమీ దేవి, ఎన్ సాంబశివరావు, రెడ్ రిబ్బన్ క్లబ్ మెంబెర్ నందకిషోర్, ఈగల్ సబ్ ఇన్స్పెక్టర్ యమ్. వీరంజనేయులు, నవజీవన్ బాల భవన్ జోనల్ కోఆర్డినేటర్స్ ఎన్ దేవమని, జె జ్యోతి చంద్రిక, ఎస్ కే నజ్మా, కె ప్రియాంక, ఎస్ జాకబ్ రాజు, బి రమేష్, డి వెంకటేశ్వరావు, ఏ సతీష్ , కే బి ఎన్ కళాశాల ఉపాధ్యాయులు మరియు విద్యార్థిని విధ్యార్థులు పాల్గొన్నారు.

## అక్షరాల వాస్తవం



చెరుకులోని తీయదనము
తరువులోని త్యాగగుణము
అందరికీ ఆదర్శము
గురువులోని గొప్పతనము
పొలంలోని పచ్చదనము
పసి పిల్లల చక్కదనము
మిక్కిలి నేత్రానందము
వికసించిన పూలవనము
అమ్మ మనసు చల్లదనము
మల్లెపూల మెత్తదనము
జగతిలోన ఘనము ఘనము
వర్ణించుటనెవరి తరము!
నాన్న గుండె ప్రేమమయము
కుటుంబాన వెచ్చదనము
వారే రక్షణ కవచము
ఇంటిలో స్వర్గధామము

**గద్వాల సోమన్న,**
9966414580

## గుండ్ల చెరువు ఆయకట్టు సాగు నీరు అందించాలి

**- మాజీ ఎమ్మెల్సి తొండపు దశరథ జనార్ధన్**



**వత్సవాయి జూన్ 26 (వార్తప్రభ)** రాజకీయ కార్యదర్శి తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు మాజీ ఎమ్మెల్సి తొండపు దశరథ జనార్ధన్ జగ్గయ్యపేట నియోజకవర్గం లింగాల గ్రామంలోని గుండ్ల చెరువు ఆయకట్టు సాగు నీరు అందించాలనే దృఢ సంకల్పంతో గురువారం సంబంధిత జిల్లా ఇరిగేషన్ అధికారులతో స్వయంగా క్షేత్రస్థాయిలో పర్యటించి తగు సూచనలు చేయడమైనది. ఈ కార్యక్రమంలో చీఫ్ ఇంజనీర్, మైనర్ ఇరిగేషన్ అధికారి శ్రీనివాస రావు, లింగాల మాజీ సర్పంచ్ తొండపు జగన్ మోహన్ రావు రైతులు తదితరులు పాల్గొన్నారు

అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా ఇంధిరాగాంధి మున్సిపల్ స్టేడియంలో....

# కళాశాల విద్యార్థినీ విద్యార్థులకు డ్రగ్స్ వినియోగం వలన కలిగే అనర్ధాలపై అవగాహనా సదస్సు నిర్వహించిన ఎన్.టి.ఆర్.జిల్లా పోలీసులు.

## సుమారు 3000 మంది వివిధ శాఖల సిబ్బంది మరియు కళాశాల విధ్యార్ధిని విధ్యార్ధులతో స్టేడియం నుండి డి.వి.మ్యానర్ హెూటల్ వరకు మెగా వాకథాన్











**విజయవాడ పశ్చిమ జూన్ 26 :(వార్తా ప్రభ ప్రతినిధి)** అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా, ఆంధ్రరాష్ట్రాన్ని మాదకద్రవ్య రహిత రాష్ట్రంగా మార్చాలనే ఉద్దేశంతో రాష్ట్ర డి.జి.పి. హరీష్ కుమార్ గుప్తా ఆదేశాల మేరకు ఎన్.టి.ఆర్ జిల్లా పోలీస్ కమీషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు ఆధ్వర్యంలో గురువారం ఇంధిరాగాంధి మునిసిపల్ స్టేడియం నందు కళాశాల విద్యార్థినీ విద్యార్థులకు"డ్రగ్స్ కు బానిస కావద్దు నీ తల్లి కన్నీటికి కారణం అవ్వద్దు." "డ్రగ్స్ ను తరిమి కొడదాం - యువతను కాపాడుధాం" అనే నినాధాలతో డ్రగ్స్ వినియోగం వలన కలిగే అనర్ధాలపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఎన్.టి.ఆర్ జిల్లా పోలీస్ కమీషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు , జిల్లా కలెక్టర్ లక్ష్మి షా , ఎం.ఎల్.ఏ. గద్దె రామ్మోహన రావు, డి.సి.పి.లు శ్రీమతి కె.జి.వి.సరిత, ఎ.బి.టి.ఎస్.ఉదయారాణి , కృష్ణ మూర్తి నాయడు ఎడీసీపీ గుణ్ణం రామ కృష్ణ , ఎ.వి.ఎల్ ప్రసన్న కుమార్ , సబ్ కలెక్టర్ కావూరి చైతన్య , ఈగల్ టీం సభ్యులు, అన్నీ శాఖల అధికారులు, సిబ్బంది మరియు వివిధ కళాశాలల విధ్యార్ధినీ విధ్యార్ధులు సుమారు 3000 మంది వరకు పాల్గొన్నారు.ఈ సంధర్భంగా డి.సి.పి. శ్రీమతి కె.జి.వి.సరిత మాట్లాడుతూ.... రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు అన్నీ జిల్లాలో జిల్లా కలెక్టర్ మరియు పోలీసు కమిషనర్ ఆద్వర్యంలో అన్నీ ప్రభుత్వ శాఖల మరియు కళాశాలల విధ్యార్ధినీ విధ్యార్ధులతో పెద్ద ఎత్తున అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. ముఖ్యంగా మా ఆహ్వానాన్ని మన్నించి ఈ కార్యక్రమానికి విచ్చేసిన అంధరికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తరపున, మా పోలీస్ శాఖ మరియు ఎన్టీఆర్ జిల్లా యాజమాన్యం తరపున హార్ధిక ధన్యవాదాలు స్వాగతం తెలియజేసుకుంటూ ఉన్నాం. ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ ఎక్కువ ఇన్వాల్వ్మెంట్ అయ్యేవిధంగా ఇతర డిపార్ట్మెంట్స్ అన్నీ కూడా ఎంతో చక్కటి సమన్వయం చేసుకుని ఈ ఇంటర్నేషనల్ డే అగైనెస్ట్ డ్రుగ్ అబ్యూస్ అండ్ ఇల్లిసిట్ ట్రాఫికింగ్ -2025 సెలెబ్రేట్ చేసుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు.ఇప్పుడే సి.పి. చాలా గట్టి వాయిస్ ఇచ్చారు ఎట్టి పరిస్థితుల్లోనూ జిరో టోలరెన్స్ టు డ్రుగ్ అనే నినాదం వంధశాతం చేసేంత వరకు ఆంధ్రప్రదేశ్ పోలీస్ నిద్రపోదు అని చెప్పారు, అధెవిధంగా జిల్లా కలెక్టర్ ఆంధ్రప్రదేశ్ ని డ్రగ్స్ రహిత ఆంధ్ర రాష్ట్రంగా తీర్చిదిద్దుతామని చెప్పారు వారందరికీ ధన్యవాదాలు తెలియజేశారు.ఎం.ఎల్.ఎ. గద్దె రామమోహన్ రావు మాట్లాడుతూ.... ఈ రోజు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రత్యేకంగా చేపట్టిన ఈ ప్రపంచంలో ఈరోజు అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవంగా చేసిన సందర్భంగా డ్రగ్స్ ను నిరోధించడానికి ప్రతి ఒక్కళ్ళు కృషి చేయాలి, మాదకద్రవ్యాల వలన కలిగే నష్టం గురించి ప్రత్యేకంగా యువత విద్యార్థుల్లో అంధరికి అవగాహన కల్పించాలి, ఈ సమాజానికి భావిభారత పౌరులుగా ఉన్న మీకు ఈ యొక్క కార్యక్రమం నుంచి ప్రజలందరినీ కాపాడుకు కాపాడే బాధ్యత కూడా మన మీద ఎంతో ఉంది అని ఆలోచించి గురువారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రత్యేక గుంటూరు పట్టణంలో ఆయన ఈ కార్యక్రమాన్ని ఆయన స్వయంగా చేపట్టారు. ఇదే సేవలో మన విజయవాడ నగరం ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన అధికారి యంత్రాంగని మనస్ఫూర్తిగా అభినంధానాలు తెలియజేస్తూ ఇది ప్రతి ఒక్కరి సమస్య, ఈ సమస్యకు పరిష్కారం ఒక కలెక్టర్ చేతుల్లోనూ సిపి చేతుల్లోనే ఉందనుకుంటే అది కరెక్ట్ కాదు, ప్రతి తల్లి, ప్రతి తండ్రి, ప్రతిబిడ్డ, డ్రుగ్ రహిత అవసరాన్ని గురించి ఆలోచించవలసిన అవసరం ఉంది. ఈ రోజున ప్రతి తల్లిదండ్రులు కూడా తమ బాధ్యతగా తన కుటుంబంలో ఎవరికైనా అలాంటి అలవాటున్న అలాంటి అలవాటు అలవాటు పడే అవకాశం ఉన్న దాని కంట్రోల్ చేసుకోవాల్సిన బాధ్యత ఉంది అంతేగాని ఎవరైనా మన ఇంట్లో ఒక వ్యక్తి దానికి అలవాటు పడితే కుటుంబమంతా సర్వనాశనం కాకుండా చుట్టుపక్కల ఉన్న సమాజం అంతా కూడా సర్వనాశనం అవుద్ది. కాబట్టి దీన్ని మనస్ఫూర్తిగా అవగాహన చేసుకుని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయుటమే కాకుండా నిత్యము అది మనం మనసులో పెట్టుకొని అవకాశం ఉంది మేరకు దీనికి అవగాహనపర్చడానికి ప్రయత్నం చేయాలని తెలియజేశారు. అనంతరం నగర పోలీసు కమిషనర్ శ్రీ ఎస్.వి.రాజ శేఖర బాబు మాట్లాడుతూ...... ఈ కార్యక్రమం సంధర్భంగా ఇక్కడకు వచ్చిన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక నమస్సుమాంజలు తెలియజేశారు. ఈ రోజు అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సంధార్బంగా ఒక పెద్ద కార్యక్రమాన్ని మనం ఏర్పాటు చేసుకున్నాము, డ్రగ్స్ రహిత ఆంధ్ర ప్రదేశ్, డ్రగ్స్ రహిత ఎన్టీఆర్ జిల్లా సాధన దిశగా మన వేస్తున్న తొలి అడుగుగా వేస్తున్నాము. గత ఒక సంవత్సరం నుండి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం మాదకద్రవ్యాల వినియోగంపై ఉక్కు పాదం మోపి ముందుకు వెళ్ళడం జరిగితుంది కొన్ని వందల అరెస్టులు జరుగుతున్నాయి కొన్ని వేల కేజీలు గంజాయి సీజ్ చేసిన కూడా ఇంకా ఆ ట్రేస్ ఇంకా ఉన్నాయి ట్రేసెస్ ని కచ్చితంగా మొత్తం తీసేయాలి అంటే పోలీస్ శాఖ చాలా గట్టిగాకృషి చేయడం జరుగుతుంది. ఈ మధ్యన రాష్ట్ర ప్రభుత్వం వారు పిట్ ఎన్ డి పి ఎస్ యాక్ట్ అనే ఒక ప్రివెంటివ్ డిటెక్షన్ యాక్ట్ మీద కేసెస్ పెట్టమని చెప్పడం జరిగింది. దీని వలన ఈ కేసులో వారిని ఎటువంటి విచారణ లేకుండా ఒక సంవత్సరం జైలు లో పెట్టడం జరుగుతుంది. అందులో భాగంగా ఇప్పటికీ 11 మంది మీద ఈ యాక్ట్ పెట్టి గవర్నమెంట్ ని పంపించడం జరిగింది. అందులో ఐదు మంది అమలు చేస్తున్నాము, మాదకద్రవ్యాల వినియోగం మరియు రవాణా అనేది ఎటువంటి పరిస్థితిలో సహించేది లేదు అన్న విషయాన్ని స్పష్టంగా సమాజానికి తెలియ చెప్పాలని ఉద్దేశంతో చాలా కఠినంగా వ్యవహరిస్తున్నాము సో దయచేసి విద్యార్థులు కూడా ఇటువంటి గంజా పోకడలకు వెళ్లకూడధనే విషయాన్ని అందరూ గుర్తు పెట్టుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ మధ్య మేము ఒక చిన్న ఆపరేషన్ చేశాం ఎంతమంది అసలు గంజాయి సేవిస్తారు అని, ఒక వ్యక్తి దొరికితే అతనిని విచారిస్తే దాదాపు 125 మంది విద్యార్థులు పేర్లు బయటకు వచ్చాయి. దీనిపై శక్తి వంచనలు లేకుండా అన్నీ శాఖాల సమన్వయంతో ముఖ్యంగా జిల్లా కలెక్టర్ గారి ఆద్వర్యంలో జిల్లాలో వైద్య ఆరోగ్యశాఖ అధికారిగా విద్యాశాఖ పోలీస్ శాఖ ఎక్సైజ్ డిపార్ట్మెంట్ అందరు కూడా కలిసికట్టుగా ఒక బహుత్కర కార్యక్రమంతో ఈరోజు ముందుకు వెళ్తున్నామన్నారు. ఇధి ఇంతటితో ఆగధు చివరి కేజీ గంజా సీజ్ చేసే వరకు గంజాయిని సమూలంగా తొలగించే వరకు నిద్రపోవాల్సిన అర్హత మనకు లేదని గుర్తుపెట్టుకుని ముందుకు వెళ్ళాలి అని తెలియజేశారు.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.... ఈ రోజు అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవంలో భాగంగా ఎన్టీఆర్ జిల్లాలో విజయవాడలో ఇంత పెద్ద ఎత్తున కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన సీపీ గారికి పోలీసు డిపార్ట్మెంట్ కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేసుకుంటూ ఉన్నాను, ఇది చాలా అవసరం మనం అవేర్నెస్ ఎంత క్రియేట్ చేస్తామో అంత పిల్లల్ని అలాగే సమాజాన్ని ఈ డ్రగ్స్ బారినుంచి దూరంగా పెట్టగలుగుతాము, నీకేమైనా చెడు అలవాటు ఉంటే ఇప్పుడే తప్పుకోండి జిల్లా నుంచి వెళ్లిపోండి తప్పతే ఇక్కడగనక తప్పులు చేస్తాం అనుకుంటే మాత్రం వదిలేయలేదు జాగ్రత్తగా ఉండండి. ఇదే సమయంలో తల్లిదండ్రులందరికీ అలాగే పిల్లలందరికీ టీనేజర్స్ కి ఎవరైతే క్యూరియాసిటీతో చేస్తున్నాడో వారికి చిన్న సలహా డ్రగ్స్ తీసుకోవడం కన్నా విషం తీసుకోవడం ఎంతో మంచిది ఎందుకంటే విషం తీసుకుంటే ఒకసారి చనిపోతారు డ్రగ్స్ తీసుకుంటే సమాజాన్ని, మీ కుటుంబాన్ని చంపేసి తర్వాత చనిపోతారు, ఎవరైనా మీ స్కూల్లో కాలేజెస్ లో లేదా మీ ఇంటి పక్కన చుట్టుపక్కన ఎవరైనా తీసుకుంటున్నారంటే వాళ్ళు చేసే వాళ్ళ గురించి ఇన్ఫర్మేషన్ మీ దగ్గరలో ఉన్న పోలీస్ శాఖకు గాని, సచివాలయంలో ఉన్న డిపార్ట్మెంట్ అధికారులకు గాని తెలియజేయండి. వాళ్ళను ఏమి చేయము డ్రుగ్ డీ అడిక్షన్ సెంటర్ల ద్వారా వారికి ఈ అలవాటు మనుకునేలాగా నేర్పించడం జరుగుతుంది. కాబట్టి దయచేసి ఈ డ్రగ్ మహామ్మారిని మనం తరిమికొట్టాలి మన సమాజం మా విజయంతో విజన్ 2024 నుంచి దూరం చేయాలి ఇది భావితరాలకు మంచిది, భవిష్యత్తుకు మంచిది, సమాజానికి మంచిది అని తెలియజేశారు. అనంతరం డి.సి.పి. శ్రీమతి కె.జి.వి.సరిత కార్యక్రమానికి వచ్చిన అందరితో...... అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం మరియు అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం నాడు నేను ఈ ప్రతిజ్ఞ చేయుచున్నాను. మనదేశ భావితరాల భవిష్యత్ దృష్ట్యా మన దేశాన్ని, మన రాష్ట్రాన్ని మాదక ద్రవ్యాల నుంచి విముక్తి చేయడానికి కృషి చేస్తానని, మాదకద్రవ్యాల వినియోగాన్ని వ్యతిరేకిస్తాననీ, ఇతరులను కూడా అదేవిధంగా వ్యతిరేకించడానికి ప్రోత్సహిస్తానని, మాదకద్రవ్యాల వినియోగం వలన కలిగే దుష్పరిణామాల గురించి నా కుటుంబ సభ్యులకు, స్నేహితులకు మరియు సమాజానికి తెలియచేస్తానని, ఈ ఉద్యమం లో చురుకుగా పాల్గొంటానని, ఉచిత టోల్ ఫ్రీ నెంబర్లు 112 లేదా 1972 గురించి అవగాహనా మరియు చైతన్యం కలిగిస్తూ మాదకద్రవ్య రహిత ఆంధ్ర ప్రదేశ్ నిర్మాణానికి కృషి చేస్తానని, మనఃసాక్షిగా ప్రతిజ్ఞ చేస్తున్నాను అని ప్రతిజ్ఞ చేయించారు.అనంతరం ఇంధిరాగాంధి మునిసిపల్ స్టేడియం నుండి ర్యాలీ ప్రారంభించి హెూటల్ డి.వి.మ్యానర్ వరకు బందర్ రోడ్డులో మెగా వాకథాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు.

## యోగా 'అంథమ్' సాంగ్ ప్రొడ్యూసర్ కావూరి ని అభినందించిన ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని)



**విజయవాడ పశ్చిమ జూన్ 26 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఇంటర్నేషనల్ యోగా డే సందర్భంగా నిర్వహించిన పాటల పోటీల్లో రాష్ట్ర స్థాయిలో ప్రథమ బహుమతి పొందిన యోగం పాటకి కాన్సెప్ట్ అండ్ ప్రొడ్యూసర్ కావూరి అశోక్ కుమార్ గురువారం గురునానక్ కాలనీ ఎన్టీఆర్ భవన్ లో ఎంపీ కేశినేని శివనాథ్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. యోగా అంథమ్ కాన్సెప్ట్ తయారు చేయటంతో పాటు...నిర్మించేందుకు ముందడుగు వేసిన కావూరి అశోక్ కుమార్ ను ఎంపీ కేశినేని శివనాథ్ ప్రత్యేకంగా అభినందించారు. రాష్ట్ర స్థాయిలో ప్రథమ బహుమతి పొందిన ఈ పాటకు లక్షరూపాయల బహుమతి లభించింది. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ బిల్డింగ్ అండ్ కన్స్ట్రక్షన్ అడ్వైజరీ కమిటీ చైర్మన్ గొట్టుముక్కల రఘురామరాజు, టిడిపి రాష్ట్ర కార్యదర్శి గన్నె ప్రసాద్ (అన్న), వుడా మాజీ చైర్మన్ తుమాటి ప్రేమనాథ్, విజయవాడ అర్బన్ మాజీ ప్రచార కార్యదర్శి కిలారి చంద్రశేఖర్ పాల్గొన్నారు.

## తెలుగు దేశం పార్టీ జెండా ఆవిష్కరించిన మాజీ జడ్పిటిసి గజ్జి కృష్ణమూర్తి..



**పెనుగంచిప్రోలు, జూన్ 26( వార్త ప్రభ )** పెనుగంచిప్రోలు మోడల్ కాలనీలో తెలుగుదేశం పార్టీ దిమ్మెకు అల్లరి మూకలు వైకాపా జెండా కట్టినారు. సోషల్ మీడియాలో ఇది వైరల్ కావడంతో పోలీసు వారు సిసి కెమెరాలో పరిశీలించి అల్లరముకలను పిలిపించి మంద లించినారు.గురువారం తెలుగుదేశం పార్టీ నాయకులు మాజీ జెడ్పిటిసి గజ్జి కృష్ణమూర్తి పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జిల్లేపల్లి సుధీర్ బాబు, ఎత్తిపోతల చైర్మన్ నూతలపాటి కృష్ణ,మాజీ ఎంపీటీసీ గెర సుబ్బారావు,మైనార్టీ సెల్ నాయకులు షేక్ చిన్న, పెనుగొండ రాందాస్, పెనుగొండ నంద, కారం వెంకటేష్, అయితం రాజు శీను, చల్లా శీను, వేముల శివ, తదితరులు పాల్గొన్నారు.

## మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే దుష్ప్రభావాలపై అవగాహన ర్యాలీ



**హనుమాన్ జంక్షన్, జూన్ 26(వార్తాప్రభ)**హనుమాన్ జంక్షన్ ఎస్ఐ వి .సురేష్ ఆధ్వర్యంలో ఈరోజు మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే దుష్ప్రభావాలపై అవగాహన ర్యాలీ హనుమాన్ జంక్షన్ లో నిర్వహించారు . ఎస్ ఐ సురేష్ మాట్లాడుతూ యువత విద్యార్థి దశ నుంచి క్రమశిక్షణ, విద్యాసంభ్యసించాలని కోరారు. చిన్న వయసులోనే సరదా సరదాగా సిగరెట్ కాల్చడం అనంతరం చెడు స్నేహితులతో కలిసి మత్తుకి అలవాటు పడి నేరాలు చేయడం జరుగుతుంది కాబట్టి దూరంగా ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ, మండల పరిషత్తు అధికారులు సిబ్బంది బాపులపాడు జడ్పీ హైస్కూలు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న డోలి కష్టాలు

**అల్లూరి, జూన్ 26 :(వార్తా ప్రభ ప్రతినిధి):** అల్లూరి జిల్లాలోని కొంత గ్రామాల్లో రహదారి సౌకర్యం లేక గిరిజనులు ఇప్పటికీ డోలిపై ఆసుపత్రికి వెళ్లాల్సిన పరిస్థితి ఎదుర్కొంటున్నారు. పాడేరు మండలంలోని వరంకూర గ్రామానికి చెందిన గర్భిణి కొర్రా రత్నాలమ్మను కుటుంబ సభ్యులు మినుములూరు వరకు 5 కి.మీ. డోలిపై మోసుకొచ్చారు. రహదారి సౌకర్యం కల్పించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## పేద కుటుంబానికి మంత్రి సుభాష్ రూ.20 వేలు ఆర్థిక సహాయం



**రామచంద్రపురం, జూన్ 26 :(వార్తా ప్రభ ప్రతినిధి)**కష్టకాలంలో ఉన్న ఒక కుటుంబానికి రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ఆపన్న హస్తం అందించి అండగా నిలిచారు. ఆ నిరుపేద కుటుంబానికి రూ.20 వేలు ఆర్థిక సహాయం అందించి మీకు తోడుగా నేనున్న అంటూ భరోసా ఇచ్చారు. వివరాల్లోకి వెళితే.. రామచంద్రపురం మండలం ఏరుపల్లి గ్రామానికి చెందిన చవకల సతీష్ ఇటీవల కాలం చేశారు. ఆయన మరణంతో ఆ కుటుంబం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటుంది. ఈ విషయం కూటమి నాయకుల ద్వారా తెలుసుకున్న మంత్రి గురువారం సాయంత్రం మృతుడు సతీష్ కుటుంబాన్ని పరామర్శించి రూ. 20 వేల రూపాయలు చెక్కు ద్వారా ఆర్థిక సహాయం చేసి మనో ధైర్యం కల్పించారు. కష్టకాలంలో, ఆపద సమయాల్లో ఉన్న నిరుపేదల కుటుంబాల పట్ల మానవత్వాన్ని, తన సేవా నిరతిని మంత్రి వాసంశెట్టి సుభాష్ చాటుకుంటూనే ఉన్నారు. కష్టంలో ఉన్న తమకు సాయం చేసిన మంత్రి సుభాష్ కు కుటుంబ సభ్యులు, కూటమి నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.

# మార్కాపురంను జిల్లా కేంద్రంగా తక్షణమే ప్రకటించాలి..

## -మార్కాపురం జిల్లా సాధకుల వేదిక నాయకుల డిమాండ్



**నంద్యాల,జూన్ 26 (వార్తాప్రభ) :** నంద్యాల జిల్లా కేంద్రం శ్రీశైలం పుణ్యక్షేత్రం నకు , సున్ని పెంట తదితర ప్రాంతాలకు సుమారు 150 కి మీ ల దూరంలో ఉందని, శ్రీశైలం పుణ్యక్షేత్రం ప్రస్తుతం మార్కా పురం డివిజన్ కేంద్రంకు 80 కి మీ దూరంలో ఉన్నదని,మార్కాపురం జిల్లాలో కలపాల్సిన పరిస్థితులు,అనుకూలతలు ఎన్నో ఉన్నాయని మార్కాపురం జిల్లా సాధకుల వేదిక నాయకులు గోపాలుని హరిహం రావు, పి ఎల్ పి యాదవ్ తెలిపారు.గురువారం మార్కాపురం సబ్ కలెక్టర్ కార్యాలయ ఏ ఓ రవీంద్రారెడ్డి ని కలిసి ఈ మేరకు వినతి పత్రాన్ని ఇవ్వడమైనది.అదే విధంగా 70 కి మీ దూరంలో ఉన్న వినుకొండ ను కూడా మార్కాపురం జిల్లాలో కలిపే అవకాశాన్ని పరిశీలించాలని వారు కోరారు. మార్కాపురం, గిద్దలూరు, ఎర్రగొండపాలెం, దర్శి, కనిగిరి నియోజకవర్గం నంద్యాల జిల్లాలోని శ్రీశైలం సున్నిపెంట ప్రాంతాలను కూడా వీలుంటే వినుకొండను కూడా కలిపి మార్కాపురం జిల్లా కేంద్రంగా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. 2024 ఎన్నికల్లో ఇచ్చిన హామీ లో భాగంగా మార్కాపురం కేంద్రంగా మార్కాపురం జిల్లాను ప్రకటించాలని కోరుతూ వినతి పత్రంలో కోరడమైనది.అదే విధంగా వెనుకబడిన మార్కాపురంను జిల్లా చేస్తే పశ్చిమ ప్రకాశ ప్రజల చిరకాల వాంఛ వెలుగొండ ప్రాజెక్టు కూడా త్వరితగతిన పూర్తవడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం జిల్లా సాధకుల వేదిక నాయకులు రంగస్వామిగౌడ్,కె.అబ్రహం రాజ్ కుమార్, బుర్రి చిన్న వెంకటేశ్వర్లు యాదవ్, ప్రముఖ యువ న్యాయవాది పిన్నిక నాగార్జున ప్రసాద్ యాదవ్,యాదవ మహా సంఘం రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యులు మెట్ల చెంచయ్య యాదవ్ ,పిన్నిక చక్రపాణి యాదవ్,సీనియర్ బీసి నాయకులు కంచెర్ల నాగార్జున గౌడ్,వెంకటేష్ యాదవ్,రమణ తదితరులు పాల్గొన్నారు....

# మాదకద్రవ్యాలను సమాజం నుండి తరిమికొడదాం

## -ప్రిన్సిపల్ సివిల్ జడ్జి శ్రీ వాసుదేవ్



**గుడివాడ,జూన్ 26 (వార్తాప్రభ) :** యువతను నిర్వీర్యం చేస్తున్న మాదకద్రవ్యాల వాడకాన్ని నియంత్రిస్తూ, యువతను చిత్తు చేస్తున్న మత్తు వ్యసనాలను సమాజం నుంచి తరిమికొట్టాలని ప్రిన్సిపల్ సివిల్ జడ్జి శ్రీ ఎస్. వాసుదేవ్ గారు పిలుపునిచ్చారు. అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా స్థానిక గవర్నమెంట్ ఐ.టి.ఐ కాలేజీ నందు మండల న్యాయ సేవాధికార కమిటీ, గుడివాడ వారీ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి వాసుదేవ్ గారు మాట్లాడుతూ పిల్లల నుండి పెద్దవారి వరకు డ్రగ్స్ వినియోగం అధికంగా ఉంది వారికున్న ఒత్తిడిని, బాధలను తగ్గించుకోవడానికి మద్యం, సిగరెట్, ఇతర మాదకద్ర వ్యాలను ఉపయోగిస్తూ తాత్కాలిక ఉపశమనం పొందుతూ ఉంటారు కానీ అది వదులుకోలేని వ్యసనంలా మారిపోతుందని తద్వారా వారి భవిష్యత్తు అంధకారం అవుతుందన్నారు. వారి జీవితమే కాకుండా, వారి పై ఎన్నో ఆశలు పెట్టుకున్న వారి కుటుంబ పరువు ప్రతిష్ట దెబ్బ తింటుందన్నారరు. తల్లిదండ్రులు పిల్లలను తరచు గమనిస్తూ మాదకద్రవ్యాల జోలికి పోకుండా అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్, పోలీసు అఫీసర్స్, ప్యానల్ అడ్వకేట్స్, పారా లీగల్ వాలంటీర్లు పాల్గొన్నారు.

# మైనర్ బాలికపై లైంగిక దాడి -పోక్సో కేసు నమోదు



**గుడివాడ,జూన్ 26 (వార్తాప్రభ) :** గుడివాడ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కొత్తపేటకు చెందిన 16 ఏళ్ళ మైనార్ బాలికపై అదే ప్రాంతంలో నివాసించే మైనార్ బాలుడు ప్రేమ నెపంతో మాయమాటలు చెప్పి టిడ్కో కాలనీ గృహ సముదాయంలోని గదికి బలవంతంగా తీసుకెళ్లి లైంగిక దాడికి పాల్పడ్డాడని ఆరోపణలలై కేసు నమోదు చేసినట్లు తాలుక పోలీసు స్టేషన్ ఎస్.ఐ ఎన్.చంటిబాబు తెలిపారు. గురువారం అయన విలేకర్లతో మాట్లాడుతూ ఈ నెల 23వ తేదీన కొత్తపేటకు చెందిన మైనార్ బాలిక ఇంటర్ మెదటి సంవత్సరం చదువుతున్న బాలిక తనపై అదే ప్రాంతానికి చెందిన నిందిత బాలుడు టిడ్కో గృహంలోకి తీసుకు వెళ్ళి లైంగిక దాడి చేసినట్లు తెలిపిందన్నారు. పైన పేర్కొన్న వివరాల మేరకు బాధితురాలి తల్లి నిందిత బాలుని తండ్రిని ప్రశ్నించగా, అతను కూడా దురుసుగా ప్రవర్తించి, వారిని చంపేస్తానని బెదిరించాడని పేర్కొన్నారు. మైనార్ బాలిక తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోక్సో యాక్టు బిఎన్ఎస్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చంటిబాబు తెలియజేశారు.

# వ్యభిచార గృహంపై దాడి - కేసు నమోదు

**గుడివాడ,జూన్ 26 (వార్తాప్రభ) :** కృష్ణా జిల్లా ఎస్పీ శ్రీ ఆర్.గంగాధర్ రావు ఐపీఎస్ వారి ఆదేశాల మేరకు, గుడివాడ ఎస్డిపిఓ వి ధీరజ్ వినీల్ ఆధ్వర్యంలో, గుడివాడ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మల్లాయపాలెం పంచాయతీకి చెందిన లక్ష్మీ నగర్ కాలనీలో వ్యభిచార కార్యకలాపాలు జరుగుతున్నాయని విశ్వసనీయ సమాచారం ఆధారంగా గుడివాడ రూరల్ ఎస్ఐ నంబూరి చంటి బాబు మరియు సిబ్బంది దాడి చేశారు. ఈ దాడిలో వ్యభిచార గృహాన్ని నిర్వహిస్తున్న కోరాడ శివకుమారి, భర్త పేరు పోలిరాజు, వయసు 38 సంవత్సరాలు, కులం యాదవ, చిరునామా లక్ష్మీ నగర్ కాలనీ, మల్లాయపాలెం పంచాయతీ, గుడివాడ మండలం అనే మహిళను అరెస్ట్ చేశారు. అదేవేళలో అక్కడ నుండే ఒక బాధిత మహిళను రక్షించడమైనది. సదరు ఘటనపై ఎస్ఐ చంటి బాబు కేసు నమోదు చేయగా.. గుడివాడ రూరల్ సీ.ఐ ఎస్ ఎల్ ఆర్ సోమేశ్వర రావు దర్యాప్తు చేపట్టి ముద్దాయిని రిమాండ్ కు పంపినారు.

# మత్తు మాయను తరిమికొట్టేందుకే..

# నశా విముక్త భారత్ అభియాన్



**గుడివాడ,జూన్ 26 (వార్తాప్రభ) :** గుడివాడ ప్రాజెక్ట్ నందు గుడివాడ లోని అన్ని సెక్టార్ల పరిధిలో ఉన్నటువంటి పాఠశాలలో నషాయుక్త భారత్ అభియాన్ కార్యక్రమం పై అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా గుడివాడలో కొన్ని పాఠశాలలకు సిడిపిఓ ఏ. విజయ ఫ్లోరెన్స్ హాజరై నేటి యువత అన్ని రంగాలలో ఎంతో ప్రావీణ్యం చెంది ఉన్నారు. వారు జీవించే విధానంలో ఎటువంటి మత్తు పదార్థలకు బానిసలు కాకుండా ఏ విధంగా జాగ్రత్తలు తీసుకోవాలి అనే విషయాలపై అవగాహన కల్పించారు. వారిచే నషాయుక్త భారత్ – మనందరి బాధ్యత సాధిద్దాం.. సాధిద్దాం డ్రగ్స్ లేని సమాజం సాదిద్దాం అని నినాదాలు ఇచ్చి ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ర్యాలీ జరిపించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ కె. నాగ జ్యోతి, బి.కె.డి భవాని, ఏ. జయంతి, స్కూలు యాజమాన్యం అంగన్వాడి వర్కర్స్ ఎల్.డబ్ల్యు.వి రమా దేవి, బి. శ్రీదేవి, టి. పృల్లన్న ఉదయ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# యువతను పట్టి పీడిస్తున్న డ్రగ్స్ మహమ్మారి



**గుడివాడ,జూన్ 26 (వార్తాప్రభ) :** మత్తు పదార్దాలు, మాదక ద్రవ్యాలకు యువత దూరంగా ఉండాలని, డ్రగ్స్ రహిత ఆంధ్ర ప్రదేశ్ గా మన రాష్ట్రం ఉండాలని ఎక్సైజ్ సి.ఐ. పి. వెంకట రమణ పేర్కొన్నారు. డ్రగ్స్ నిరోధక దినం సందర్భంగా స్థానిక అక్కినేని నాగేశ్వర రావు కళాశాలలో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సుకు ఆయన ముఖ్య అతిధిగా విచ్చేసి డ్రగ్స్ మహమ్మారి నేడు ప్రపంచాన్ని పట్టి పీడిస్తున్న భయంకర వ్యసనం అన్నారు. డ్రగ్స్ వలన విచక్షణ కోల్పోయి ఏమి చేస్తున్నారో కూడా వారికి తెలియకుండా పోతుందని, దీనివలన విద్యార్ధులు యొక్క బంగారు భవిష్యత్తు నాశనమైపోతుందని దీన్ని తరిమికొట్టాల్సిన భాద్యత యువత, విద్యార్ధులపై ఉందన్నారు. డ్రగ్స్ మాఫియా సమాచారం తెలిస్తే టోల్ ఫ్రీ నెంబరు 14500 ఫోన్ చెయ్యాలని కోరారు. 2025 అంతర్జాతీయ మాదకద్రవ్య దుర్వినియోగ వ్యతిరేక దినోత్సవం నినాదం "గొలుసులను విచ్ఛిన్నం చేయడం, నివారణ, చికిత్స మరియు అందరికీ పునరుద్ధరణ" మాదకద్రవ్య దుర్వినియోగం మరియు అక్రమ రవాణాను పరిష్కరించడంలో ప్రపంచ సంఘీభావం యొక్క అవసరాన్ని నొక్కి చెబుతుందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.జె.ఎస్. కుమార్ తెలియజేసారు. ఈ కార్యక్రమములో కళాశాల పాలక వర్గ ప్రెసిడెంట్ ఎల్.ఆర్.కె. ప్రసాద్, కళాశాల సెక్రటరీ అండ్ కరెస్పాండెంట్ కె.ఎస్.అప్పారావు, వైస్ ప్రిన్సిపాల్ శ్రీమతి బి.ఎస్.ఎస్. పద్మజ, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్ధినీ, విద్యార్ధులు పాల్గొన్నారు.

# త్రిబుల్ ఐటీ కి ఆరుగురు విద్యార్థులు ఎంపిక



**కోడూరు, జూన్ 26 (వార్తాప్రభ) :** కోడూరు మండలం స్వతంత్ర పురం జిల్లా పరిషత్ పాఠశాల కు చెందిన ఆరుగురు విద్యార్థినిలు త్రిబుల్ ఐటీ కి ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు మెండు ఉమామహేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఇమడాబత్తిన పల్లవి, అప్పల భవిత, బత్తుల ప్రవల్లిక,పామర్తి లౌక్య,బొమ్మిడి తేజ,జరుగు డోనాశ్రీ రాజీవ్ గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాలెడ్జ్ టెక్నాలజీ త్రిబుల్ ఐటీ కాలేజీలలో సీట్లు సాధించారన్నారు.



హౌసింగ్ డిఇ బాధ్యతల స్వీకారం.. గుడివాడ సబ్డివిజన్ నూతన హౌసింగ్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్గా బాధ్యతలు చేపట్టిన వి. రమేష్బాబు గురువారం మర్యాదపూర్వకంగా శాసనసభ్యులు వెనిగండ్ల రామును కలిశారు. ఈ సందర్భంగా ఆయన ఎమ్మెల్యేకు పుష్పగుచ్చం అందజేశారు. అనంతరం రాము మాట్లాడుతూ విధి నిర్వహణలో ఎటువంటి ఆటంకాలు ఉండవని ప్రభుత్వ నిబంధనలను తూ.చ. తప్పకుండా పాటించాలని సూచించారు.

**గుడివాడ,జూన్ 26 (వార్తాప్రభ) :**

# చదువుతోనే దేశాభివృద్ధి : కేసరపల్లి ఉపసర్పంచ్ జాస్తి శ్రీదర్ బాబు



**గన్నవరం,జూన్ 26 (వార్తాప్రభ) :** గ్రామీణ ప్రాంతంలో అక్షరాస్యత శాతాన్ని పెంచడంలో దాతలసాయం కీలకంగా మారిందని కేసర పల్లి ఉప సర్పంచ్ జాస్తి శ్రీధర్ బాబు( చిన్ని) అన్నారు ఇంటర్ మొదటి సంవత్సరం ఫలితాలలో రాష్ట్రస్థాయి ఎనిమిదో ర్యాంకు సాధించిన గన్నవరం నియోజకవర్గానికి చెందిన తోట కుసుమ ప్రియకు కేసరపల్లి పెట్రోల్ బంక్ సెంటర్లో జరిగిన కార్యక్రమంలో కుసుమ ప్రియను సత్కరించి తన వంతు సహాయంగా ఉన్నత చదువులు చదువుకోవటానికి పదివేల రూపాయల ఆర్థిక సహాయం శ్రీధర్ బాబు( చిన్ని) చేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ చదువును పేద విద్యార్థులు వజ్రాయుధంగా తీసుకోవాలని చదువు ద్వారానే ఉన్నత శిఖరాలు అధిరోహించి తమ జీవితాల్లో వెలుగులు నింపుకోవాలని సూచించారు నిరక్షరాస్యత రూపుమాపటానికి ప్రభుత్వం అధికార యంత్రాంగం విశేషంగా కృషి చేస్తుందని కొనియాడారు. దాతలు తమ సహకారాన్ని ఇంకా ఎక్కువగా అందించాలని కోరారు కేసరపల్లి గ్రామంలో తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని కుసుమ ప్రియ జీవితంలో మంచి ఉన్నత శిఖరాలు సాధించాలని సాధించాలని ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు సొంటి కిషోర్ బాబు, ప్రముఖ న్యాయవాది సొంటి వీరబాబు, చిన్ని యువసేన నాయకులు బోయపాటి తారక రామారావు, రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# మత్తు పదార్ధాలు సమాజాన్ని నాశనం చేస్తాయి : ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

- మాదక ద్రవ్య వ్యతిరేక దినోత్సవ అవగాహన ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే రాము, ఎస్డబ్ల్యుసి చైర్మన్ రావి, అధికారులు మరియు కూటమి పార్టీల నాయకులు..





**గుడివాడ,జూన్ 26 (వార్తాప్రభ) :** మత్తు పదార్థాలు సైలెంట్ కిల్లర్లులా పనిచేస్తూ సమాజాన్ని నాశనం చేస్తాయని ఎమ్మెల్యే వెనీగండ్ల రాము పేర్కొన్నారు. అంతర్జాతీయ మాదకద్రవ్య వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని గుడివాడ పట్టణ వ్యాప్తంగా శుక్రవారం సాయంత్రం నిర్వహించిన అవగాహన ర్యాలీలో, అధికార యంత్రాంగం, విద్యార్థులు, యువతతో కలిసి ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పాల్గొన్నారు. పురపాలక సంఘ కార్యాలయం వద్ద ప్రారంభమైన ర్యాలీ మార్కెట్ సెంటర్, వాసవి చౌక్, ఏజికే స్కూల్ సెంటర్ మీదుగా కైకాల కళామందిర్ వద్దకు చేరుకుంది. ర్యాలీలో ఉత్సాహంగా పాల్గొన్న విద్యార్థులు, యువత, మత్తు పదార్థాలు వద్దు వద్దని, సామూహిక సంకల్పం సమాజ శ్రేయస్సు అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ మాదకద్రవ్యాల వినియోగం సరదాగా మొదలై పెద్ద వ్యసనాంగా మారుతుందనీ, డ్రగ్స్ కు బానిసైన వాళ్లకు సమాజంతో పనిలేదని ఉన్మాదుల్లా మారి సమాజంపై తీవ్ర ప్రభావం చూపుతారని ఆయన అన్నారు. మాదకద్రవ్యాల రహిత సమాజ నిర్మాణంలో అందరం భాగస్వామ్యం కావాలని, మత్తు పదార్థాలకు సంబంధించి సమాచారం తెలిస్తే 1972కి కాల్ చేయాలని, తద్వారా ఒకరి జీవితాన్ని బాగు చేయడమే కాక సమాజానికి మంచి చేసిన వారమవుతామని తెలిపారు. ముఖ్యంగా గుడివాడ నియోజకవర్గంలో గంజాయి, ఇతర మత్తు పదార్థాల వినియోగంపై పోలీసు యంత్రాంగం ఉక్కు పాదం మోపేలా కఠిన చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన చెప్పారు. డ్రగ్స్, గంజాయి నియంత్రణకు సీఎం చంద్రబాబు ఏర్పాటు చేసిన ఈగల్ టీం సత్ఫలితాలను ఇస్తుందని అధికారులు తెలిపారు. ఏపీలో గత ఐదేళ్లుగా గంజాయి, డ్రగ్స్ రవాణా పెరిగిపోయిందని చెప్పారు. కూటమి ప్రభుత్వంలో డ్రగ్స్, గంజాయి రవాణాను నిరోధించామని ఏపీ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు అన్నారు. ప్రజల్లో కూడా వీటిపై మరింత చైతన్యం రావాలని పిలుపునిచ్చారు. నో డ్రగ్, నో ఎడిక్షన్ అనే నినాదం అందరిలో ఉండాలని కూటమి నాయకులు పేర్కొన్నారు. అనంతరం మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా ఎమ్మెల్యే రాము, అధికారులు, కూటమి నాయకులు, విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ జి.బాలసుబ్రమణ్యం, మున్సిపల్ కమిషనర్ ఎస్.మనోహర్, గుడివాడ జనసేన ఇన్చార్జి బూరగడ్డ శ్రీకాంత్, సీనియర్ టిడిపి నాయకులు లింగం ప్రసాద్, పంద్రాజు సాంబయ్య, డాక్టర్ గోర్జి సత్యనారాయణ, చేకూరు జగన్మోహన రావు, కడియాల గణేష్, గుడివాడ పట్టణ జనసేన అధ్యక్షుడు మజ్జి శ్రీనివాస్, శ్రీ విగ్నేశ్వర స్వామి వారి దేవస్థాన కమిటీ చైర్మన్ సాయన రాజేష్, ఇంచార్జి తాసిల్దార్ టీవీ కిరణ్ కుమార్, అసిస్టెంట్ కమిషనర్ పి. శ్రీనివాస్, సి.ఏలు కొండపల్లి శ్రీనివాసరావు, చిన్ని నాగ దుర్గాప్రసాద్, ఎస్సైలు, పలువురు పోలీస్ సిబ్బంది, గుడివాడ పట్టణ పరిధిలోని పలు పాఠశాలలు, కళాశాలల విద్యార్థులు, యువత, పలు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు ఉద్యోగులు పాల్గొన్నారు.

# బాపులపాడులో బ్యాంక్ డిపాజిటర్లకు అవగాహనా సదస్సు



**హనుమాన్ జంక్షన్,జూన్ 26 (వార్తాప్రభ) :** ఆర్బీఐ సహకారంతో అర్టిడ్స్ ఆధ్వర్యంలో బాపులపాడులో డిపాజిటర్ అవగాహన కార్యక్రమం గురువారం బాపులపాడు లోని మహిళా సాధికార కార్యాలయం, ఎం.పి.పి. కార్యాలయ ప్రాంగణంలో డిపాజిటర్ ఎడ్యుకేషన్ అవగాహన వర్క్షాప్ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఆర్టిడ్స్ (సమీకృత గ్రామీణ గిరిజనాభివృద్ధి సేవా సంస్థ, కట్టేవరం, తెనాలి) మరియు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సంయుక్తంగా నిర్వహించాయి. కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్గా డా. బి. భిక్షారావు పాల్గొని, ఆర్బీఐ నియమాలు, ప్రభుత్వ పథకాలు, రకాల రుణాలు, సబ్సిడీపై రుణాలు, బ్యాంకు ఖాతాల నిర్వహణ వంటి అంశాలపై మహిళలకు స్పష్టమైన అవగాహన కల్పించారు. సమావేశంలో పాల్గొన్న మహిళలతో ప్రత్యక్ష పరస్పర సంభాషణ ద్వారా వారి సందేహాలను నివృత్తి చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ "డిపాజిటర్లకు తమ హక్కులు, రక్షణ చర్యలపై గ్రామీణ స్థాయిలో అవగాహన కల్పించడమే కార్యక్రమ లక్ష్యం" అని పేర్కొన్నారు. మరో రిసోర్స్ పర్సన్గా ఆర్.ఎస్. శంకర్ రావు (రిటైర్డ్ బ్యాంక్ మేనేజర్) పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా డిపాజిటర్ల హక్కులు, బ్యాంకింగ్ మోసాలు, డిజిటల్ మోసాలు, కె.వై.సి. అవసరాలు, పొదుపు ప్రాముఖ్యత, డార్మెంట్ ఖాతాల ప్రమాదాలు, మహిళల స్వయం సహాయక సంఘాలు, మైక్రోఫైనాన్స్, భీమా పథకాలు, అటల్ పెన్షన్ యోజన, క్రెడిట్ స్కోర్, రైతులకు పంట రుణాలు, పీఎం కిసాన్, పంటల బీమా తదితర అంశాలపై విపులంగా వివరించారు. డిజిటల్ ప్రపంచంలో మహిళలు మోసాలకు గురికాకుండా అప్రమత్తంగా ఉండాలని, బ్యాంకింగ్ వ్యవస్థ పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలని ఆయన సూచించారు. ఇందులో భాగంగా కళాజాతా బృందం మహిళల కోసం ప్రత్యేక సాంస్కృతిక ప్రదర్శన నిర్వహించింది. ఈ కార్యక్రమంలో డిపాజిటర్ల హక్కులు, బ్యాంకింగ్ అవగాహన, డిజిటల్ మోసాలపై ప్రజ్ఞను కలిగించే సందేశాత్మక అంశాలను వినోదాత్మకంగా, జానపద శైలిలో సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్టిడ్స్ ప్రతినిధి తేజ, ఎ.పీ.ఎం. శ్రీనివాస్ రావు పాల్గొన్నారు. కార్యక్రమానికి ఆర్టిడ్స్ ప్రతినిధి బి. భిక్షా రావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "డిపాజిటర్లకు ఆర్థిక భద్రత కల్పించేందుకు అవగాహన కల్పించడం, బ్యాంకింగ్ మోసాల నివారణకు గ్రామీణ ప్రాంతాల్లో శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం మా ప్రధాన లక్ష్యంఅని అన్నారు.

# కృష్ణా మిల్క్ యూనియన్ ప్రాజెక్టు కామధేను, వీరవల్లి ప్లాంట్ ను సందర్శించిన కైరా డెయిరీ పాలకవర్గం సభ్యులు



**హనుమాన్ జంక్షన్,జూన్ 26 (వార్తాప్రభ) :** దేశంలోనే అందుబాటులో ఉన్న అత్యాధునిక సాంకేతికతతో నిర్మించిన కృష్ణా మిల్క్ యూనియన్ ప్రాజెక్టు కామధేను, వీరవల్లి ప్లాంట్ ను ఇటీవల అనేక బృందాలు సందర్శిస్తున్నాయి. ఎన్ డి డి బి వారి సూచనల మేరకు పంజాబ్ రాష్ట్రం నుంచి పంజాబ్ డెయిరీ ఫెడరేషన్ లోని కైరా డెయిరీ వారు ప్రాజెక్టు కామదేను ప్లాంట్ వీరవల్లి ను సందర్శించడం జరిగింది. ఈ సందర్శన సందర్భంగా కైరా డెయిరీ పాలకవర్గ సభ్యులు మరియు అధికారులు మాట్లాడుతూ ప్రాజెక్ట్ కామదేను వీరవల్లి ప్లాంట్, ఆటోమేటెడ్ ప్లాంట్స్ కి ఒక రోల్ మోడల్ లాంటిదని, ఈ ప్లాంట్ ని అతి తక్కువ కాలంలో అత్యద్భుతంగా నిర్మించిన కృష్ణా మిల్క్ యూనియన్ కు, చైర్మన చలసాని ఆంజనేయులు కి, మేనేజింగ్ డైరెక్టర్ కొల్లి ఈశ్వరబాబు కి ప్రత్యేక అభినందనలు తెలుపుతూ, భవిష్యత్తులో కృష్ణా మిల్క్ యూనియన్ మరింత అభివృద్ధి చెందాలి అని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డెయిరీ వైస్ చైర్మన్ ఉపేందర్ సింగ్, డైరెక్టర్ రమన్దీప్ సింగ్, జనరల్ మేనేజర్ హర్మేందర్ సింగ్ సందు, ఇంజనీరింగ్ మేనేజర్ హజూర్ సింగ్, ప్రాజెక్ట్ కామధేను ప్లాంట్ హెడ్ ఎం.సరిత పాల్గొన్నారు.

# మాదక ద్రవ్యాల నియంత్రణ ప్రతి పౌరుని బాధ్యత :: ఎస్పై చాణిక్య



**కోడూరు, జూన్ 26 (వార్తాప్రభ) :** మాదకద్రవ్యాల వినియోగం వలన కలిగే దుష్ప్రభావాల పై యువత, విద్యార్థులకు అవగాహన కలిగి ఉండాలని మాదక ద్రవ్యాల నియంత్రణ ప్రతి పౌరుని బాధ్యత కోడూరు ఎస్సై చాణిక్య అన్నారు. గురువారం అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం' సందర్భంగా కోడూరు ఎస్సై చాణిక్య ఆధ్వర్యంలో భారీ ర్యాలీని నిర్వహించారు. కోడూరు జిల్లా పరిషత్ పాఠశాల వద్ద నుంచి ఎంపీడీవో కార్యాలయం వరకు నిర్వహించిన ర్యాలీ లో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు శ్రీ కోటరాగవయ్య కళాశాల విద్యార్థులు 200 మందికి పైగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సమాజంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా డ్రగ్సను అరికట్టేందుకు పోలీసులకు సహకారం అందించాలన్నారు. విద్యార్థులు, యువత మాదకద్రవ్యాల బారిన పడి జీవితాలు నాశనం చేసుకోవద్దని సూచించారు. మాదకద్రవ్యాల వినియోగం, రవాణా పై ఎటువంటి సమాచారం తెలిసినా డయల్ 100, 1972 ఫ్రీ నంబర్ కు సమాచారం అందించాలని కోరారు.మాదకద్రవ్యాల నిషేధ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి రామదాసు ఈవో పిఆర్డి నాగ రేవతి డిప్యూటీ తాసిల్దార్ సౌజన్య కిరణ్మయి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# పాఠశాల విద్యార్థులకు విద్యా సామాగ్రి పంపిణీ చేసిన డాక్టర్ పిచ్చయ్య




**కొమరోలు,జూన్ 26 (వార్తాప్రభ) :** కొమరోలు మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,అల్లినగరంలో చదువుతున్న 100 మంది పాఠశాల విద్యార్థులకు హిందీ కాపీరైటింగ్ పుస్తకాలు,పెన్నులు, పెన్సిల్లు,రబ్బర్లు మెండర్లు మొదలైన విద్యా సామాగ్రిని యడవల్లి గ్రామానికి చెందిన యశ్వంత్ ఎడ్యుకేషనల్ సొసైటీ గౌరవాధ్యక్షులు మరియు ఇదే పాఠశాల హిందీ ఉపాధ్యాయులైన డాక్టర్ మొర్రి. పిచ్చయ్య తన సొంత నిధుల నుంచి ఖర్చు చేసి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పద్మజకు గురువారం అందజేయగా వాటిని పాఠశాల విద్యార్థులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు మాట్లాడుతూ మొర్రి పిచ్చయ్య హిందీ ఉపాధ్యాయులుగా ఇదే పాఠశాలలో పనిచేస్తూ పాఠశాల అభివృద్ధికి సహకరిస్తున్నారని తెలిపారు.విద్యార్థులకు స్పోకెన్ ఇంగ్లీష్ ప్రత్యేక శిక్షణ తరగతులను హరికుమార్ చౌదరి నిర్వహిస్తున్నారన్నారు. దాత మొర్రి. పిచ్చయ్య మాట్లాడుతూ విద్యార్థులు విద్యా సామాగ్రిని వినియోగించుకొని శ్రద్ధగా చదువుకోవాలని మరియు విద్యార్థుల విద్యాభివృద్ధికి తన వంతు సహకారం ఎల్లవేళలా ఉంటుందని తెలిపారు.

# మత్తు పదార్దాలకు దూరంగా ఉండాలి




**గుంటూరు,జూన్ 26 (వార్తాప్రభ) :** మానవుని జీవితాన్ని నాశనం చేసే మత్తు పదార్దాలకు దూరంగా ఉండాలని, కుటుంబాలలో కల్లోలం కలిగించి,సంతోషాన్ని దూరం చేసే హానికరమైన ( గంజాయి, కొకైన్, గుట్కా, పొగాకు వంటి) వాటిని తక్షణమే విడనాడాలని టి జె పి యస్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి బి హెచ్ కామేశ్వర శాస్త్రి పేర్కొన్నారు.జాతీయ సేవా పథకం గుంటూరు జిల్లా నోడల్ అధికారి డాక్టర్ జె వి సుధీర్ కుమార్ మాట్లాడుతూ ఈరోజు అంతర్జాతీయ మత్తు పదార్దాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా జాతీయ సేవా పథకం వారి ఆధ్వర్యంలో కళాశాల విద్యార్థులకు అవగాహనా కార్యక్రమం కలిగించడం జరిగిందని,'మత్తు పదార్దాలు జీవితాలను ఎలా నాశనం చేస్తాయి" అనే అంశం మీద వ్యాసరచన పోటీలు నిర్వహించి విద్యార్థులకు బహుమతులు ఇవ్వడం జరిగిందని చెప్పారు.తరువాత విద్యార్థుల తో మా జీవితాలను నాశనం చేసే మత్తు పదార్దాల జోలికి వెళ్ళము అని ప్రతిజ్ఞ చేయించడం జరిగింది.ఈ కార్యక్రమం లో పి జి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ యస్ అనితా దేవి, వైస్ ప్రిన్సిపాల్ భానుమురళి, సి పి టి ఇంచార్జ్ జి సురేష్ కుమార్, పి. అప్పారావు మరియు యన్ యస్ యస్ విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రైవేటు బడుల్లో నాణ్యమైన విద్య అందేనా...?

● అనుభవం...అర్హతలేని ఉపాధ్యాయులే ఎక్కువ ● వేలకు వేలు ఫీజులు కట్టినా.... నాన్యతలేని విద్యే ● పట్టించుకోని విద్యాశాఖ అధికారులు



కొన్ని ప్రైవేట్ స్కూల్స్ లలో పిల్లలకు నాణ్యమైన విద్య అందటంలేదని సాధారణంగా వినిపిస్తున్న మాట. అయితే, ఇది అన్ని ప్రైవేట్ పాఠశాలలకూ వర్తించదు. కొన్ని ప్రైవేట్ పాఠశాల లు మంచి విద్యను అందిస్తున్నప్పటికీ, మరికొన్ని మాత్రం ఫీజులు ఎక్కువగా వసూలు చేసి నాణ్యత లేని విద్యను అందిస్తున్నాయన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి.దీనికి కారణం అర్హత, అనుభవం లేని ఉపాధ్యాయులే అని చెప్పడం అతిశయోక్తి కాదు.

**జి.కొండూరు,జూన్ 26 (వార్తాప్రభ) :** మండలంలోని కొన్ని ప్రైవేట్ స్కూల్స్ లలో చాలావరకు అర్హత, అనుభవం లేని ఉపాధ్యాయులే ఉన్నారు.తక్కువ జీతాలతో అనుభవం లేని ఉపాధ్యాయులను నియమించు కుంటున్నాయి.టెన్త్, ఇంటర్, డిగ్రీ చదివి ఇంటిదగ్గర ఖాళీగా ఉంటున్న కొందరు మహిళలకు రూ.3 వేలు, రూ. 4 వేలు మహాఐతే రూ. 5వేలు కు మించి జీతాలు ఇవ్వని పాఠశాలలే ఎక్కువ. ఇంత తక్కువ జీతానికి ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న వారు పిల్లలకు ఏ మేరకు నాణ్యమైన విద్యను అందిస్తున్నారన్నదే తల్లిదండ్రుల ప్రశ్న. దీని వలన విద్యార్థుల చదువుపై ప్రభావం పడే అవకాశం లేకపోలేదు.కొన్ని ప్రైవేట్ పాఠశాలల్లో పిల్లలను బట్టీ చదువులకు అలవాటు చేస్తారు.ఈ బట్టీ చదువులు విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి ఉపయోగపడదు. ఐదవ తరగతికి వచ్చిన పిల్లలకు కనీసం ఫండమెంటల్స్ కూడా రావడం లేదు.

**మౌలిక సదుపాయాలు మృగ్యం:** కొన్ని ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు వేలకు వేలు ఫీజులు తీసుకుంటున్నప్పటికీ పాఠశాలలో పిల్లలకు అవసరమైన మౌలిక సదుపాయాలు సరిగా లేవని తల్లిదండ్రులు వాపోతున్నారు.రేకుల షెడ్డుల్లో చదువులు, టాయిలెట్స్ శుభ్రంగా లేకపోవడం వంటి సమస్యల తో విద్యార్థులు సతమతం అవుతున్నారు.

**కొరవడిన పర్యవేక్షణ:** ప్రభుత్వ నిబంధనలు పాటించని ప్రైవేట్ పాఠశాలలపై విద్యాశాఖ అధికారుల పర్యవేక్షణ కొరబడిందని తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు.బుక్స్ కి, స్కూల్ ఫీజు అంటూ అధిక ఫీజులు వసూలు చేస్తున్నప్పటికీ విద్యాశాఖ అధికారులకు ఏమాత్రం చలనం లేదని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# గంజాయి నిర్మూలన పై కూటమి ప్రభుత్వం కఠిన చర్యలు

● అన్నపూర్ణ ఆంధ్రప్రదేశ్ గా తీర్చిదిద్దేందుకు కృషి ● టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్



**అమరావతి,జూన్ 26 (వార్తాప్రభ) :** కూటమి ప్రభుత్వం గంజాయి నిర్మూలనపై ప్రతిష్ట చర్యలు ద్వారా గంజాయి ఆంధ్రప్రదేశ్ అనే మచ్చను తొలగించి మళ్లీ అన్నపూర్ణ ఆంధ్రప్రదేశ్ గా తీర్చిదిద్దేందుకు కృషి ప్రారంభించిందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్ తెలిపారు. అమరావతిలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రాన్ని మదకగా ద్రవ్యాలను పూర్తిగా నిర్మించేందుకు ప్రత్యేక మంత్రుల కమిటీ నిత్యం పర్యవేక్షిస్తుందని ఆయన తెలిపారు గంజాయితిని అరికట్టేందుకు ప్రత్యేకంగా ఈగల్ విభాగాన్ని ఏర్పాటు చేసిందని ఈ ఫోర్స్ గంజాయి సాగు రవాణా వినియోగం సహా ప్రతి దశలో నిగా పెట్టి నేరస్తులకు కఠిన శిక్షలు పడేలా చర్యలు తీసుకుంటుందని ఆయన తెలిపారు రాష్ట్రాన్ని బయట నుంచి వచ్చే స్మగ్లర్లు పట్టుకునేందుకు ప్రత్యేక పోలీస్ బృందాలను నియమించామని తెలిపారు డ్రోన్లు శాటిలైట్ జిపిఎస్ ట్రాకింగ్ బ్లాక్ చెయిన్ టెక్నాలజీ ఎఐ ఆధారిత సీసీ టీవీలు వంటి ఆధునిక సాంకేతిక పద్ధతులతో గంజాయి నియంత్రణకు ప్రభుత్వం నడుము బిగించిందని ఆయన తెలిపారు గత ప్రభుత్వంలో గంజాయి కేంద్రంగా పేరుగాంచిన ఆలూరి జిల్లాలో నేడు గంజాయి సాగు తగ్గిపోగా మారుమూల గిరిజన గ్రామాల్లో గంజాయి సాగు పూర్తిగా తగ్గిపోయిందని స్థానిక పోలీసులు అధికారులు గిరిజనులను చైతన్యవంతుల్ని చేస్తూ గంజాయి నిర్మూలనలో కఠినంగా వ్యవహరిస్తున్నారని ఆయన తెలిపారు గంజాయి సాగు రవాణా వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలపై గిరిజన రైతులు స్థానిక ప్రజలు విద్యార్థుల మధ్య అవగాహన కార్యక్రమాన్నిలు నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు రాష్ట్రాన్ని మాదక ద్రవ్యాల రహితంగా తీర్చిదిద్దేందుకు ప్రతి జిల్లాలోనూ నార్కోటిక్స్ కంట్రోల్ సెంటర్లో ఏర్పాటు అయ్యాయని ప్రతి పోలీస్ స్టేషన్ స్థాయిలో స్థానిక ప్రజాప్రతినిధులు గ్రామ పెద్దలు రైతులతో కలిసి పరివర్తన పేరిట చర్చ సమయాలు సమావేశాలు చర్చా సమావేశాలు నిర్వహిస్తూ గంజాయి నిర్మూలనలో ప్రజల భాగస్వామ్యాన్ని పెంపొందిస్తున్నామని ఆయన తెలిపారు రాష్ట్రాన్ని గంజాయి రహితంగా చేయడంలో భాగంగా స్మగ్లర్లు ఆస్తులను జప్తి చేయడంతో పాటు సాగుదారులను గుర్తించి వారి ప్రభుత్వ పథకాలు రద్దు చేయాలని యోచనలో కూటమి ప్రభుత్వం ఉందని ఆయన తెలిపారు కఠిన చర్యలు విస్తృత నిఘా వల్ల గంజాయి సాగు గత సంవత్సరంలో 11 000 ఎకరాల నుండి ప్రస్తుతం ఈ ఏడాదిలో 100 ఎకరాల కంటే తక్కువగా ఉందని ఆయన తెలిపారు గంజాయి ప్రదేశ్ గా మార్చిన జగన్ రెడ్డి పాలన... అన్నపూర్ణ ఆంధ్ర ప్రదేశ్ లో ఉన్న రాష్ట్రాన్ని గత వైసిపి పాలల్లో గంజాయి ఆంధ్ర ప్రదేశ్ గా మార్చారని పాతర్ల రమేష్ విమర్శించారు గంజాయి సపనకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాన్ని దేశానికి రాజధానిగా వైసీపీ పాలకులు నిలిపారని ఆయన విమర్శించారు రాష్ట్రంలో మత్తు పదార్థాలకు బానిసలై గత ఐదేళ్ల పాలనలో 1, 745 మంది యువత ఆత్మహత్యలకు పాల్పడ్డారని ఆయన విమర్శించారు గత జగన్ ప్రభుత్వ హయాంలో పాఠశాలలు కాలేజీలు టూషన్ బడ్డీలు ప్రదేశాలు మత్తు పదార్థాల కేంద్రాలుగా మారిపోయాయని విద్యాసంస్థలు పరిధిలోని గంజాయి డ్రగ్స్ అమ్మకాలు ఎన్నో వచ్చాయని ఆయన తెలిపారు తన పాలల్లో రాష్ట్రాన్ని గంజాయి అడ్డగా మార్చి యువత భవిష్యత్తులో చెలగాటమాడిన జగన్ రెడ్డి తెనాలిలో గంజాయి బానిసలుగా మారి పోలీసులపై దాడికి పాల్పడ్డ వారిని పరామర్శించి మరింత నీచమైన రాజకీయ సంస్థకి జగన్ దారి తీసాదని ఆయన తీవ్రంగా విమర్శించారు.

# అవనిగడ్డ సబ్ డివిజన్ పోలీస్ శాఖకు మరో మూడు బొలెరో వాహనాలు సమకూర్చిన జీఎస్ రావు

● ఐజీ అశోక్ కుమార్ చేతుల మీదుగా పోలీస్ శాఖకు అప్పగించిన జీఎస్ రావు



**అవనిగడ్డ,జూన్ 26 (వార్తాప్రభ) :** అవనిగడ్డ నియోజకవర్గంలో వితరణశీలి గా పేరుగాంచిన లిఖిత ఇన్ఫ్రా లిమిటెడ్ అధినేత జీఎస్ రావు అవనిగడ్డ సబ్ డివిజన్ పోలీసులకు మరో మూడు బొలెరో వాహనాలను సమకూర్చారు.. నాగాయలంక గ్రామానికి చెందిన గడిపాటి శ్రీనివాసరావు ( జీఎస్ రావు) లిఖిత ఇన్ఫ్రా లిమిటెడ్ కంపెనీ ద్వారా దేశ వ్యాప్తంగా గుర్తింపు పొందారు.. తన జన్మ స్థానమైన అవనిగడ్డ నియోజకవర్గంలో పోలీస్ అధికారులు మరింత సమర్థవంతంగా విధులు నిర్వహించేందుకు వీలుగా ఆరు పోలీస్ స్టేషన్లు, అవనిగడ్డ, చల్లపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయాలకు, అవనిగడ్డ డీఎస్పీ కార్యాలయానికి ఒక్కో బొలెరో వాహనాన్ని సమకూర్చుతానని పోలీస్ శాఖకు హామీ ఇచ్చారు.. ఇప్పటికే నాగాయలంక పోలీస్ స్టేషన్ కు వాహనాన్ని అందించిన జీఎస్ రావు గురువారం మరో మూడు వాహనాలను ఐజీ అశోక్ కుమార్ చేతుల మీదుగా ఎస్పీ గంగాధర్ కు అప్పగించారు.. తాను ముందుగా చెప్పినట్లు 9 బొలెరో వాహనాలకు అదనంగా మరో వాహనాన్ని హైవే పెట్రోలింగ్ కోసం ఇస్తానని ఐజీ అశోక్ కుమార్ కు తెలిపారు.. దీంతో నియోజకవర్గానికి మొత్తం 10 నూతన బొలెరో వాహనాలు సమకూరుతాయని, వీటితో మరింత సమర్థవంతంగా అవనిగడ్డ సబ్ డివిజన్ పోలీసులు విధులు నిర్వహించాలని ఐజీ సూచించారు.. జీఎస్ రావు దాతృత్వం మరింత మందిలో స్ఫూర్తి కలిగిస్తుందని ఐజీ ఆశాభావం వ్యక్తంచేశారు.. అనంతరం ఎస్పీ గంగాధర్ తో కలసి జీఎస్ రావును ఘనంగా సత్కరించి పోలీస్ శాఖ తరుపున జ్ఞాపికను అందజేశారు.. మరో నెల రోజుల్లో మిగిలిన ఆరు వాహనాలను కొనుగోలు చేసి జిల్లా ఎస్పీకి అందిస్తానని ఈ సందర్భంగా జీఎస్ రావు తెలిపారు.. వరదలు, ఉప్పెనలు తరచుగా వచ్చే అవనిగడ్డ నియోజకవర్గంలో పని చే పోలీసుల విధి నిర్వహణ మరింత సులువుగా ఉండాలన్న ఉద్దేశంతో రూ కోటి కి పైగా వెచ్చించి 10 బొలెరోలు అందిస్తున్నట్లు జీఎస్ రావు చెప్పారు. ఆయన వెంట దివి ప్రాంత ప్రముఖులు శీలం అశ్విన్ కుమార్, తుమ్మల చౌదరి బాబు, కోనేరు బలరాం తదితరులు పాల్గొని జీఎస్ రావు ను అభినందించారు

# మైలవరంలో మాదక ద్రవ్యాల వ్యతిరేక ర్యాలీ







**మైలవరం,జూన్ 26 (వార్తాప్రభ) :** మాదకద్రవ్యాల వినియోగ నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకుని మైలవరం పట్టణంలో వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు,లయన్స్ క్లబ్ సభ్యులు, ఐసిడిఎస్, అంగన్వాడీ కార్యకర్తలు, మహిళా పోలీసులు, వైద్య ఆరోగ్య సిబ్బంది, చాంబర్ ఆఫ్ కామర్స్,ఆశా వర్కర్లు తదితరులు కలిసి గురువారం మైలవరం సిఐ దాడి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు.స్థానిక లకిరెడ్డి హనుమిరెడ్డి ప్రభుత్వ హై స్కూల్ నుంచి డౌన్ సెంటర్ (నూజివీడు రోడ్) వరకు ఈ భారీ ర్యాలీ సాగింది. డ్రగ్స్ వినియోగానికి వ్యతిరేకంగా అవగాహన పెంపొందించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని సిఐ తెలిపారు.ఈ కార్యక్రమం లో జి.కొండూరు ఎస్ ఐ సతీష్ కుమార్, మైలవరం ఎస్ఐ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్దే కూటమి ప్రభుత్వ తొలి ప్రాధాన్యత

● రూ.30.8 లక్షలతో నిర్మించిన సిసి రోడ్లు ప్రారంభించిన మంత్రి సుభాష్



**కాజులూరు,జూన్ 26 (వార్తాప్రభ) :** గ్రామాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని, దశలవారీగా మౌలిక సదుపాయాల కల్పన జరుగుతుందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. రామచంద్రపురం నియోజవర్గం కాజులూరు మండలం కాజులూరు గ్రామంలో రూ.30.8 లక్షలతో నిర్మించిన సిమెంట్ రోడ్డులను మంత్రి వాసంశెట్టి సుభాష్ గురువారం ప్రారంభించారు. కాజులూరు లోని నాలుగు ప్రాంతాల్లో నిర్మించిన ఈ రోడ్లను కూటమి నాయకులు, అధికారులు, గ్రామ ప్రజల సమక్షంలో మంత్రి సుభాష్ లాంఛనంగా ప్రారంభించారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం( ఎం జి ఎన్ ఆర్ ఈ జి ఏ ) నిధులు వెచ్చించి ఈ సీసీ రోడ్లను నిర్మించారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. ప్రాధాన్యత క్రమంలో గ్రామాల్లో అన్ని సౌకర్యాలు కల్పిస్తామని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఇదే గ్రామంలో మరికొన్ని అభివృద్ధి పనులు రూ.19 లక్షలతో పూర్తికావస్తున్నాయని, త్వరలోనే వాటిని కూడా ప్రారంభిస్తామన్నారు. ప్రజల మౌలిక సదుపాయాల కల్పనకే తమ ప్రభుత్వం తొలి ప్రాధాన్యత అని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాంబాబు, తహసిల్దార్ రవీంద్రనాథ్ ఠాగూర్, పంచాయతీరాజ్ జేఈ శేఖర్, ఏపీవో, సచివాలయ సిబ్బంది, కూటమి పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మత్తుతో సమాజం తిరోగమనంలో పయనిస్తుంది



**అమలాపురం,జూన్ 26 (వార్తాప్రభ) :** ప్రజలు మత్తు పదార్థాల కు అలవాటు పడ్డారంటే ఆ సమాజం తిరోగమనంలో పయనిస్తోందని ఆ లాంటి చోట సామాజిక, మానసిక, శారీరక అనారోగ్యాలు తలెత్తి భవిష్యత్తును కుంగదీసే ప్రమాదం ఉందని జిల్లా కలెక్టరు ఆర్.మహేష్ కుమార్ అన్నారు. గురువారం అంతర్జాతీయ మాదక ద్రవ్యాలు, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరిం చుకొని డ్రగ్ రహిత ఆంధ్ర ప్రదేశ్ మన లక్ష్యం అనే నినాదంతో మాదకద్రవ్యాలకు దూరంగా ఉండి ప్రాణాలను కాపాడుకుం దాం అనే ఇతివృత్తంతో సత్తెమ్మ తల్లి గుడి ఎత్తు రోడ్డు నుండి పేరూరు జంక్షన్ వరకు విద్యార్థిని విద్యార్థులతో మాదక ద్రవ్యాలపై అవగాహన ర్యాలీని నిర్వహించారు ఈ సందర్భంగా ర్యాలీని ప్రారంభించి సభలో ప్రసంగిస్తూ మాదక ద్రవ్య రహిత సమాజాన్ని సాధించేందుకు అన్ని వర్గాల ప్రజలను భాగ స్వాములను చేస్తూ అవగాహనను పెంపొం దించాలని పిలుపునిచ్చారు.మాదక ద్రవ్యాలు యువత భవిష్యత్తును ఛిద్రమయ్యేలా చేస్తున్నాయని,అభం శుభం తెలియని విద్యార్థులు చిన్న వయస్సులోనే డ్రగ్స్ కు బానిసలవుతున్నారన్నారు. ప్రమాదకర వ్యసనాలపై యువత అవగాహన కలిగి ఉండాలని సూచించారు. సమాజంలో మాదక ద్రవ్యాలను నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరు బాధ్యతగా వ్యవహరించి, డ్రగ్స్ వినియోగాన్ని నిరోధించడంలో భాగస్వాములు కావాలన్నారు.యువత మాదక ద్రవ్యాల బారిన పడకుండా ఉన్నత విద్యను అభ్యసించాలని విద్యార్థులు మత్తు పదార్థాలకు బానిసై భవిష్యత్తును నాశనం చేసుకోరాదన్నారు విద్యాసంస్థలు ఇతర ప్రాంతాల్లో డ్రగ్స్ వాడకం, విక్రయిస్తున్నట్లు సమా చారం తమకు అందిస్తే చర్యలు తీసుకుంటామని,సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచు తామ న్నారు.యువత మత్తుకు బానిసై వారి ఉజ్వల భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని, ప్రతి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు.మాదకద్రవ్యాలు వద్దు. ఆరోగ్యం ముద్దు అంటూ మాదక ద్రవ్యాల వినియోగంతో చేకూరే అనర్థాలను తెలియజేయాలనే ఉద్దేశ్యంతో ఈ దినోత్సవం నిర్వహిస్తు న్నట్లు తెలిపారు. మాదక ద్రవ్యాల అక్రమ రవాణాను నివారించడం ద్వారా వినియోగాన్ని తగ్గించ వచ్చనన్నారు.మత్తులో జోగడం ప్రపంచానికి పెనువిపత్తేనని అందులోనూ శక్తివంతమైన యువత ఈ మత్తు ప్రపంచంలో జోగుతుంటే నష్టమేనని అందుకే మత్తు వదలాలన్నారు. డ్రగ్స్ ఒకసారి శరీరంలోకి ఎంటరయ్యాక వారికి కనపడేది మత్తు ప్రపంచ మేనని బడి పిల్లలకు సైతం డ్రగ్స్ చాక్లెట్స్ రూపంలో చేరువ చేస్తున్న దారుణమైన స్థితిలో నేడు మనమున్నామన్నారు. పసితనం ఈ మత్తు పదార్థాలతో వసివాడి పోతోందన్నారు. జిల్లా జాయింట్ కలెక్టరు నిశాంతి మాట్లాడుతూ యువత మాదకద్రవ్యాలకు అలవాటు పడటం సమాజానికి చాలా నష్టం కలిగిస్తుందన్నారు.నిత్యం ఏదో ఒక చోట పెద్దయెత్తున మత్తు పదార్థాలు పట్టు బడటం పరిపాటిగా మారిందనీ. ఇది చాలా ఆందోళన కలిగించే విషయం ఒకప్పుడు పట్టణాలు, నగరాలకే పరిమితమైన మత్తు పదార్థాల జాడ్యం ప్రస్తుతం గ్రామీణ ప్రాంతాలకూ పాకిందన్నారు.

# ఇన్నర్ వీల్ క్లబ్ ఆఫ్ విజయవాడ ఈస్ట్ ఆధ్వర్యంలో 60 సైకిళ్ల పంపిణీ

-ఆన్ లైన్ స్నేహాలతో జాగ్రత్తలు తప్పనిసరి :: మహిళా కమీషన్ చైర్‌పర్సన్ డాక్టర్ రాయపాటి శైలజ





**విజయవాడ,జూన్ 26 (వార్తాప్రభ) :** ఆధునిక యుగంలో మహిళల భద్రత కీలకంగా మారిందని, ఆన్‌లైన్ స్నేహాల విషయంలో జాగ్రత్తగా వ్యవహరించాలని మహిళా కమిషన్ చైర్‌పర్సన్ డాక్టర్ రాయపాటి శైలజ హెచ్చరించారు. ఇన్నర్ వీల్ క్లబ్ ఆఫ్ విజయవాడ ఈస్ట్ ఆధ్వర్యంలో నగరంలో ఎన్ ఎసి కళ్యాణ మండపంలో నిర్వహించిన ఉచిత సైకిళ్ల పంపిణీ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా శైలజ మాట్లాడుతూ సేవాభావం, మానవతా విలువలతో ముందుకు సాగుతున్న క్లబ్ అధ్యక్షురాలు డాక్టర్ పి. రేవతి , కార్యదర్శి డాక్టర్ డి. అరుణ అభినందనీయులన్నారు. వీరి నాయకత్వంలో విభిన్న ప్రజాపయోగ కార్యక్రమాలు నిర్వహించటం మదావహమన్నారు. మహిళలు తమ హక్కులపై అవగాహన పెంచుకోవాలని, అవసరమైతే మహిళా కమిషన్ సాయాన్ని తీసుకోవటంలో వెనకడుగు వద్దని వివరించారు. సమాజిక మాధ్యమ వేదికల పరంగా చైతన్యంతో పాటు అప్రమత్తత కూడా అవసర మని సూచించారు. మహిళలు స్వయం సాధికారత సాధనతో పాటు విద్యలో అగ్రగామిగా ఉండేందుకు ప్రోత్సాహిం చాల్సిన అవసరం ఉందన్నారు. సమాజ సంక్షేమం కోసం చేస్తున్న ఇన్నర్ వీల్ క్లబ్ ఆఫ్ విజయవాడ ఈస్ట్ చేస్తున్న సేవా కార్యక్రమాలు స్ఫూర్తి దాయకమన్నారు. క్లబ్ అధ్యక్షురాలు డాక్టర్ రేవతి మాట్లాడుతూ వరద బాధితులకు బట్టలు, వస్తువులు, దివ్యాంగులకు కృత్రిమ అవయవాలు,అనాథలకు అన్నదానం,ఉపాధికి కుట్టు యంత్రాలు, ల్యాప్ టాఫ్ లు, ఉపకార వేతనాలు, పర్యావరణానికి మొక్కలు ఇలా గత ఒక సంవత్సరం కాలంలో సేవా కార్యక్రమాల కోసం సుమారు ఒక కోటి రూపాయలు వ్యయం చేసామన్నారు. ఇది క్లబ్ యొక్క నిస్వార్థమైన అంకితభావానికి ప్రతీకగా అభివర్ణించారు. సభ్యుల సహకారం వల్లే ఈ స్థాయిలో సేవలందించగలిగామని, భవిష్యత్తులో ఇంకా ఎక్కువ మందికి మేలు చేసే కార్యక్రమాలు చేపట్టనున్నామన్నారు. ఈ కార్యక్రమంలో క్రాఫ్ట్ కౌన్సిల్ ఛైర్ పర్సన్ రంజన, లీల, ఇన్నర్ వీల్ సభ్యులు లక్ష్మి, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రమాణ స్వీకారోత్సవం



**తిరువూరు,జూన్ 26 (వార్తాప్రభ) :** తిరువూరు మార్కెట్ కమిటీ చైర్మన్గా ప్రమాణ స్వీకారం చేసిన రేగళ్ల లక్ష్మీ అనిత ఆమెతో పాటు డైరెక్టర్లు ప్రమాణ స్వీకారం చేశారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాద్ చిన్ని మరియు ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కృష్ణ జిల్లా సహకార బ్యాంక్ చైర్మన్ నెట్టెం రఘురాం మరియు నియోజకవర్గ సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు జనసేన బిజెపి నాయకులు పాల్గొన్నారు



పెడన శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్న టిఎన్ఎస్ఎఫ్ కృష్ణాజిల్లా అధ్యక్షుడు నిమ్మగడ్డ సత్యసాయి మరియు సభ్యులు..

-గుడివాడ,జూన్ 26 (వార్తాప్రభ) :

# డ్రగ్స్ వద్దు బ్రో..

● డ్రగ్స్ కు వ్యతిరేకంగా పోలీసువారి ఆధ్వర్యంలో భారీ ర్యాలీ ● గాంధీ సెంటర్లో ప్రజా ప్రతినిధులు,అధికారులు, విద్యార్థులతో మానవహారం



**నందిగామ,జూన్ 26 (వార్తాప్రభ) :** టెర్రరిజం తర్వాత అంతర్జాతీయంగా అత్యంత ప్రభావితమైనది డ్రగ్ మాఫియా అని డీసీపీ మహేశ్వరరాజు అన్నారు. గురువారం అంతర్జాతీయ డ్రగ్స్ వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని నందిగామ అసిస్టెంట్ పోలీస్ కమిషనర్ ఏ పి జి తిలక్ ఆధ్వర్యంలో స్థానిక పోలీసు వారు డ్రగ్స్ వ్యతిరేక ర్యాలీను నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీబీ తిలక్ మాట్లాడుతూ గత సంవత్సరం ఎన్డీఏ ప్రభుత్వం అధికారాన్ని చేపట్టిన తర్వాత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జూన్ 26వ తేదీన డ్రగ్స్ వద్దు బ్రో పేరిట మత్తు పదార్థాలకు వ్యతిరేక దినోత్సవాన్ని చేపట్టారని తెలిపారు. ఆర్డీవో కే బాలకృష్ణ మాట్లాడుతూ మత్తు పదార్థాల సేకరణ అరికట్టడంతో ప్రతి ఒక్కరూ భాగస్వాములై భావితరాలకు స్వచ్ఛమైన సమాజాన్ని అందిద్దామని కోరారు. మున్సిపల్ చైర్ పర్సన్ మండవ కృష్ణకుమారి మాట్లాడుతూ విద్యార్థులు డ్రగ్స్ బారిన పడకుండా అధ్యాపకులతో పాటు తల్లిదండ్రులు కూడా అప్రమత్తతో ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ పట్టణ మండల అధ్యక్ష కార్యదర్శులు ఏచూరు రాము వీరంకి వీరస్వామిన్,పట్టణ కార్యదర్శి కాసర్ల లక్ష్మీనారాయణ సర్కిల్ ఇన్స్పెక్టర్ వై వి ఎల్ నాయుడు, అధికారులు, మున్సిపల్ కమిషనర్ లోవరాజు ప్రజాప్రతినిధులు,పెద్దలు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం




**మైలవరం,జూన్ 26 (వార్తాప్రభ) :** స్థానిక డాక్టర్ లకిరెడ్డి హనిమిరెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మైలవరం ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో గురువారం అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా మాదకద్ర ద్రవ్యాల వల్ల కలిగే దుష్ఫలితాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. మాదకద్రవ్యాల సేవనం వల్ల వచ్చే మానసిక, శారీరక ఆరోగ్య సమస్యలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ జె. శ్రీనివాస్ అన్నారు.ఈ కార్యక్రమం లో కళాశాల ప్రిన్సిపాల్ డా. ఇల్ల రవి, మైలవరం కమ్యూనిటీ హెల్త్ సెంటర్ డాక్టర్ హరి బాబు , , సబ్ ఇన్స్పెక్టర్ దుర్గా ప్రసాద్ ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.



కృష్ణా జిల్లా ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ ఇంచార్జ్ అధికారిగా గురువారం సాయంత్రం బాధ్యతలు స్వీకరిస్తున్న మైలవరం వేములూరు వెంకటరత్నం ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సొంగ సరళ కుమారి

-మైలవరంజూన్ 26 (వార్తాప్రభ) :

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188